# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 22, జూన్ 2023 | 16 పేజీలు


స్మార్ట్ సిటీ ఈ డిజిటల్ గ్రంధాలయానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని

# ఆవిష్కరించిన కేటీఆర్




గ్రంధాలయం ఒక దేవాలయం: కేటీఆర్

ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, ప్రైవేటు రంగంలో కూడా రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చిన కేటీఆర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయంలో 7 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించ తలపెట్టిన ఈ డిజిటల్ లైబ్రరీకి తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, గంగుల కమలాకర్, వినోద్‌కుమార్‌తో కలిసి శిలా ఫలకంని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు.

## శ్రీ కోదండ రామస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

























# స్మార్ట్ సిటీ ఈ డిజిటల్ గ్రంధాలయానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ పుస్తకంను ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ స్వాగత ఉపన్యాసం చేస్తూ యువ నాయకుడు, యూత్ ఐకాన్ కేటీఆర్ బుధవారం గ్రంధాలయంలోని విద్యార్థులను ఆశీర్వదించడానికి ఇక్కడకు విచ్చేసిన రామన్నకు ధన్యవాదాలు తెలియజేశారు. గంగుల కమలాకర్ మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొత్తంలో ఏసీ హాల్‌లలో విద్యార్థులను చదివిస్తున్న ఏకైక గ్రంధాలయం కరీంనగర్ గ్రంధాలయం అని, ఇక్కడ రోజు విద్యార్థులకు అనువుగా ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఉచిత వైఫై సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో కెసీఆర్, కేటీఆర్‌ల సహకారంతో రాష్ట్రంలోనే ఉత్తమ గ్రంధాలయ భవనాన్ని నిర్మించుకుని అన్ని హంగులతో అన్ని సౌకర్యాలను కల్పించబోతున్నామని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ.. విద్యార్థి నాయకుడిని ఇక్కడ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా అవకాశం ఇవ్వడం జరిగింది అని, దానికి న్యాయం చేస్తూ మీ అందరికి సేవ చేస్తున్నందుకు పొన్నం అనిల్‌కుమార్ గౌడ్‌కి శుభాకాంక్షలు అని అన్నారు. ఇక్కడ చదువుకునే విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, ప్రైవేటు రంగాలలో కూడా రానించాలని అన్నారు. ఉద్యోగాలు రాలేదని బాధ పడద్దు అని ఇక్కడ ఉన్న ఏ వస్తువు కూడా భారతీయుడు ఇచ్చింది కాదు అని వివిధ దేశాల నుండి వాళ్లు ఇచ్చే వాటిని వాడే దుస్థితి మనకి ఉండద్దు అని, మనమే ప్రపంచానికి కొత్త వస్తువులను అందించే స్థాయికి ఎదగాలని సూచించారు. ఇక్కడ మీకు గంగుల కమలాకర్, వినోద్‌కుమార్ సహకారంతో ఐటీ టవర్ మీకోసమే సిద్ధంగా ఉంది అఆన్నరు. కరీంనగర్‌కి తీగల వంతెన, మానైర్ రివర్ ఫ్రంట్ లాంటి వాటిని తీసుకువచ్చిన మీ గంగుల కమలాకర్‌కి మీరంతా



కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, యువ నాయకుడు అనిల్ నేతృత్వంలో మీకు అన్ని సౌకర్యాలను కల్పిస్తాం అన్నారు. మీరు బావి తరాలకు ఆదర్శంగా నిలిచేలా మీరు కష్టపడి చదవాలని అదేవిధంగా ప్రైవేట్ వ్యాపార రంగాలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు కుంగి పోవద్దని, మీరు బావి భారత దేశ సంపద అని అన్నారు. కేటీఆర్‌కి గంగుల కమలాకర్ చేతుల మీదుగా గ్రంధాలయ ఐడీ కార్డును అనిల్‌కుమార్‌గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ఈశ్వర్ మంత్రి, జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్, పాడి కౌశిక్‌రెఇడ్డి, ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, మేయర్ సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణరావు, సీపీ సుబ్బారాయుడు, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు రవీందర్ సింగ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరీశంకర్, కార్పొరేటర్లు జితేందర్, రాజేందర్‌రావు, వాల రమణారావు, కోఆప్షన్ సభ్యులు అంజాద్ అలి, జిల్లా గ్రంధాలయ కార్యదర్శి సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ ముబీన్ అహ్మద్ అందించిన సేవలు మరవలేనివి

**కరీంనగర్ కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా బదిలీ**

**ఎంపిపి కొత్త వినీత, జడ్పీటీసీ గీకురు రవీందర్**


**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల తహశీల్దార్‌గా మూడు సంవత్సరాల పాటు సేవల్ని అందించిన సయ్యద్ ముబీన్ అహ్మద్ కరీంనగర్ కలెక్టరేట్‌కు సూపరింటెండెంట్‌గా బదిలీపై వెళ్ళిన నేపథ్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చిగురుమామిడి మండల ప్రజలు ముబీన్ అహ్మద్ అందించిన సేవల్ని మరిచిపోరని, కోవిడ్ సమయంలో అందించిన సేవల్ని సైతం పదే పదే గుర్తుకు చేసుకుంటున్నామని, ధరణీ రిజిస్ట్రేషన్‌లు దాదాపు 6వేల పైచిలుకు పూర్తి చేసి, సుమారు 20వేల వరకు వివిధ సర్టిఫికెట్లు జారీ చేసిన గొప్ప ఘనత తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్ గారిదని, జిల్లాలో సైతం మండలానికి మంచి పేరు తీసుకువచ్చారని ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం పూలమాల, మెమెంటోతో సత్కరించారు. అధికారులు, రెవెన్యు సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు,



మిత్రులు, శ్రేయోభిలాషులు ముబీన్ అహ్మద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జింక జయంత్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, డిప్యుటీ తహశీల్దార్ రవికుమార్, రైసస మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి ఆర్‌ఐలు రాజు, శైలజ, వివిధ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్టంలోని గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరొకసారి దీవించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో విస్తృంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ముందుగా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ అండ్ ఎస్‌డిఎఫ్ నిధులు 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేసిన సీసీ రోడ్లను,లక్ష్మీపురం గ్రామాంలో రూ.30 లక్షల ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మాణం చేసిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా పెద్దంపేట గ్రామంలో సీడీపీ నిధులు 5 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టే యాదవ సంఘం కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను గ్రామ పంచాయితీలకు మంజూరు చేస్తున్నారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ,మౌళిక వసతుల రూపకల్పనకు కృషి చేస్తూ ముందుకుపోతున్నారన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మునుపెన్నడూ లేని విధంగా సీసీ రోడ్లు,మురికి కాలువలు,గ్రామాల అంతర్గత రహదారులు,మహిళా భవనాలు,కమ్యూనిటీ భవనాలు నిర్మించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానన్నారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలంతా అండగా ఉండాలన్నారు. గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ,నిట్టూరి సతీష్ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పీటిసి వంగళ తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురషోత్తం,మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ నిదానపురం దేవయ్య,మాజీ మార్కెట్ చైర్మెన్ రామచంద్రారెడ్డి,సర్పంచ్‌లు కొంకటి మల్లారెడ్డి,బండ రవీందర్‌రెడ్డి,ఓదెల రవి,ఎంపీటీసీ మానస సతీష్,మంద వెంకన్న,గోనే శ్యామ్,బుర్ర సదానందం,ఎంపీటీసీ బొల్లమల్ల శంకర్,ఉపసర్పంచ్ మేడి తిరుపతి,బోయిని చందర్,స్వప్న రాజేందర్,పిఏసిఎస్ డైరెక్టర్‌లు ముస్కు శ్రీనివాస్,ముస్కు తిరుపతి,మాజీ సర్పంచ్ జక్కే రవి,ఆయా గ్రామాల నాయకులు జక్కుల మోహన్,తాత రాజు,ఈర్ల శ్రీనివాస్,అనుముల చంద్రయ్య, నరెడ్ల సదయ్య,గురిజాల గణపతిరెడ్డి,రాణవేన వమేందర్,ఎండి హుస్సేన్,ఆవుల తిరుపతి,మేడి దేవేందర్,బండ మల్లారెడ్డి,కూకట్ల నవీన్, దేవేందర్‌రెడ్డి, వీరేశం, లక్ష్మయ్య, ముగేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య, కమలమ్మ, మల్లారెడ్డి, దామ శారధ, లావణ్య, మానస, దాసరి తిరుపతి, చంద్రశేఖర్, రాజయ్య, రాజ్‌కుమార్, కల్పన మోహన్, మహేష్, బోయిని రాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రామగుండంలో లేఖల లొల్లి..?

**- మొన్న మావోయిస్టులు, నిన్న ఆకాశ రామన్న, నేడు అధికార మెయిల్**

**- అంతా గంధరగోళం... పాత్రదారులు ఎవరు ? సూత్రదారులెవరు ?**

**- గుట్టు విప్పని మేయర్... ఎటూ తేల్చని పోలీసులు**

**- ఆకాశాన్ని అంటే అవినీతిపైనే ఈ సమరం**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అవినీతి వలయంలో కూరుకుపోయింది. కార్యాలయంలో టాప్ టూ బాటమ్ అంతా అవినీతి ఆరోపణలు. ఏ చిన్న పని చేసిన అందుకు ప్రతిఫలం కావాల్సిందే. ఇటీవల కాలంలో అవినీతి రెండు చేతులతో తింటున్నట్లు కనిపిస్తుంది. రామగుండం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. తాజాగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌ను హెచ్చరిస్తూ ఒక వార్నింగ్ లేఖ వచ్చినట్లు ఆయన పోలీసులకు తెలిపారు. ఈ వార్నింట్ లెటర్ ఈ ప్రాంతంలో కలకలం రేపింది. అయితే లెటర్ అందుకున్న మేయర్ ఇక ఆ సమస్యలను పరిష్కరించడంలో ఒక నిర్ణయానికి రావడం లేదు. లెటర్ రాగానే పోలీస్ కమీషనరేట్‌కు పోయి నానా మాత్రపు ఫిర్యాదు చేశాడు. ఇక ఆ తరువాత ఆయన ఏ విధంగా స్పందించడం లేదు. అసలు ఆ లెటర్‌లో ఉన్న సమస్య ఏమిటి, ఆ సమస్య ఎలా పరిష్కరించాలని ఆయన ఆలోచిస్తున్నారు అనేది పరిశోధకులకు ఒక పెద్ద సమస్యగా తయారైంది. అసలు మేయర్‌కు లెటర్ వచ్చిన విషయం ఎవ్వరికీ చెప్పకపోవడం కూడా ఒక చర్చనీయాంశం అయ్యింది. ఆయన కనీసం స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు లెటర్ విషయం తెల్పకపోవడం, అలాగే డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావుకు అసలుఎవ్వరికీ చెప్పకుండా గోప్యంగా ఉంచుకున్నారు. అంటే ఏమైనా వ్యక్తిగత విషయమా లేక రాజకీయ పరమైన పరిణామమా అసలు విషయం ఎందుకు బయటి వారికి చెప్పడం లేదు. అసలు ఈ లెటర్ విషయం పోలీసులకు కూడా ఏమి తెలియదని చెప్పడం గమనార్హం. అసలు ఈ లెటర్ విషయంలో మేయర్ ఒక స్పష్టమైన నిర్ణయానికి రాకపోవడం ఎవరికీ అందులో ఉన్న విషయాలను చెప్పక పోవడం ఒక పెద్ద చర్చగా తయారైంది. ఆయన లెటర్ విషయం ఎవ్వరికీ తెలియకుండా చేయడం అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. లెటర్‌లో ఏ విధమైన హెచ్చరికలు లేకపోతే అసలు ఆ లెటర్ పక్కన పడేస్తే అయిపోయేది. నగర మేయర్‌కు లేఖ అని ఒక నగర మేయర్ ఈ ప్రాంతానికి మొదటి పౌరులు అయిన విషయాన్ని మేయర్ గుర్తించడం లేదా అని కొందరు భావిస్తున్నారు. మరి ఆయన ఎమ్మెల్యే లాంటి ప్రముఖులకు చెప్పకపోవడం పలు అనుమానాలు వస్తున్నాయి. మేయర్ ఏ విధంగా ఆలోచించినా ఆయన పైన దుశ్ప్రచారాలు జరుగుతున్నాయి. లెటర్ విషయం బయట పెట్టకపోవడం ఆయనే ఒంటరి అవుతున్నారు. ఏది ఏమైనా కార్యాలయంలో జరుగుతున్న అవినీతి ఆరోపణల ఫలితంగానే ఎవరో ఇలాంటిచర్యలకు పాల్పడ్డారని భావిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా ఒక మెయిల్ పంపడం అది జిల్లా స్థాయి ఉన్నతాధికారి ఏమిటి ఇలాంటి మెసేజ్ పంపారు అని అడిగితే ఆ మెసేజ్ డిలీట్ చేయడం లాంటి చర్యలు బహుశా రాష్టంలో ఇలాంటి చర్యలు ఎక్కువగా జరిగిన ఉదాహరణలు ఉండవని మాత్రం పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అవినీతి కార్యకలాపాలను పాల్పడినట్లుగా ఇటీవల కాలంలో సిపిఐ మావోయిస్టు పార్టీ కోల్ బెల్ట్ ఏరియా బాధ్యులు హెచ్చరికలు చేస్తూ లేఖలు వ్రాశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇలాంటి సంఘటనలు జరగడం, అసలు వీటంన్నింటిని ఎవరైనా ఏమైనా అదృశ్య శక్తులు ఉన్నాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా నాయకత్వం లోపమా ? మరి పరిపాలన వైఫల్యమా, ఇలాంటి పరిస్థితులలో జిల్లా ఉన్నత స్థాయి అధికారులు జోక్యం చేసుకొని ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు జయశంకర్

**అతని అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు జయశంకర్ అని అతని అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.ఎస్‌కెఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల వద్ద తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ 12వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలిదశ మలిదశ ఉద్యమాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కొట్లాడిన వ్యక్తి జయశంకర్ అని అన్నారు.ఎంతోమంది రాజకీయ నాయకులు మేధావులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కొట్లాడి అలసిపోయి ఉద్యమాన్ని విరమించారని,ముఖ్యమంత్రి,నాటి ఉద్యమ నాయకుడు కెసిఆర్ ఉద్యమాన్ని చేపట్టిన తర్వాత కెసిఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమని నమ్మిన వ్యక్తి జయశంకర్ అని అన్నారు.కెసిఆర్ వెంటుండి సలహాలు,సూచనలు చేశారని అన్నారు. నేటి తెలంగాణ రాష్ట్ర సంస్కరణలు,పథకాలు గతంలో ఉద్యమకాలంలో కెసిఆర్ నుండి పుట్టినవేనని నేడుదేశం తెలంగాణ సంస్కరణలు కాపీ కొడుతుందని అన్నారు. స్థానిక కౌన్సిలర్‌లు కూతురు రాజేష్,తోట మల్లికార్జున్, కూసారి అనిల్, పిట్ట ధర్మరాజు, పట్టణపార్టీ ఉప అధ్యక్షులు దుమల రాజ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



# ఆరె కులాన్ని బిసి పథకంలో చేర్చాలని కేసీఆర్ కు విజ్ఞప్తి

## -- ఆరె కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు



జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలలో 15 కులాలకు చెందిన పేద,మధ్య తరగతి ప్రజలకి ఆర్థిక చేయూతనిచ్చే ఉద్దేశ్యంతో లక్ష రూపాయల పథకాన్ని ఇటీవల ప్రవేశపెట్టిందని దాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ఆ జాబితాలో ఆరె కులం లేకపోవడం విచారించదగిన విషయమని ఆరె కుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు అన్నారు. ఆయన మాట్లాడుతూ..... ప్రభుత్వం నిర్ణయించిన అర్హతలు ఉన్న ఆరె కులాన్ని బిసి లక్ష రూపాయల పథకంలో చేర్చాలని సిఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. సంవత్సర కుటుంబ ఆదాయం గ్రామాల్లో అయితే 1,50,000, పట్టణ ప్రాంతాల్లో అయితే రెండు లక్షల వరకు ఉన్న ఆరె కులస్థులు ఎక్కువ మంది ఉన్నారని, ఆరె వాళ్ళు అక్షరాస్యతలో రాష్ట్ర సగటు కంటే తక్కువ, ఆరె కులస్థుల పనిగంటలు రాష్ట్ర సగటు కంటే ఎక్కువ, తలసరి ఆదాయం రాష్ట్ర సగటు కంటే తక్కువ, ప్రభుత్వ ఉద్యోగాల్లో నామమాత్రపు వాటా, రాష్ట్ర సగటు కంటే తక్కువ భూమి కలిగి ఎక్కువ జనాభా వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారని, రాష్ట్రంలో అధిక మంది ఆరె కులస్థులు ఆర్థికంగా దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నారని అన్నారు. సిఎం ఆరె కులస్థుల ఆర్థిక స్థితిగతులను పరిశీలించి పునరాలోచన చేసి ప్రభుత్వ నిబంధనలకు అర్హులైన ఆరె కులస్థులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన బిసిలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పథకంలో చేర్చగలరని విన్నపం అని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు అదర్ సండి నాగేశ్వర్ రావు, తిప్పారపు బాపురావు, ప్రధాన కార్యదర్శి బేంబిరి కిషన్ రావు, హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జీ ఇంగిలే ప్రభాకర్, దిలీప్, ఆరె కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్టు నిరంకుశ పాలనకు నిదర్శనం


## - జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్

రామడుగు ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఎలాంటి ప్రారంభోత్సవాలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ఒక ఫ్యాషన్ అయిపోయిందని జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఎద్దేవా చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బుధవారం ఐటి శాఖమంత్రి కెటిఆర్ పర్యటన నేపథ్యంలో మండల కాంగ్రెస్ నేతలను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఇలానే అరెస్టు చేస్తే బిఆర్ఎస్ పార్టీ ఎక్కడుండేదని రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పాలను చరమగీతం పాడుతారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలపై పెడుతున్న అక్రమ కేసులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో స్టేట్ ఎస్సీ సెల్ చైర్మన్ వెన్నం రాజమల్లయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి కడారి రాయుడు, మండల కాంగ్రెస్ చేనేత అధ్యక్షులు ఆడేపు రంగన్న, గ్రామ శాఖ అధ్యక్షులు కర్ణం శ్రీనివాస్, ఎల్లసారి అంజన్న, గజ్జెల దేవేందర్, హరీష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

రామడుగు ప్రభాతవార్త:



నిత్యం యోగా చేయడం మూలంగా మనిషి ఆయుష్షు ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కర స్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెలిచాల గ్రామంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కల్లెపెల్లి పర్శారం విద్యార్థులతో పలు రకాల యోగా ఆసనాలు, మెడిటేషన్ చేయించి క్రమం తప్పకుండా యోగా చేయడం వలన ఏర్పడే ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నిత్యం యోగా సాధనతో దీర్ఘకాలిక రోగాలు నయమవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో కో కరాస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం దరఖాస్తుల గడువును పొడగించాలి

రామడుగు ప్రభాతవార్త:



బిసి కుల వృత్తుల వారికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం దరఖాస్తుల గడువును పొడగించి సాయాన్ని పది లక్షల రూపాయలకు పెంచాలని చొప్పదండి నియోజక వర్గ బిఎస్పీ పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి తిరుపతి ఒక ప్రకటనలో కోరారు. బిసి కులాల వారికి ప్రభుత్వం అందించే లక్ష రూపాయల సాయం కోసం రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేసుకున్న రెవెన్యూ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక లోపాల మూలంగా కొందరు దరఖాస్తు చేసుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా బిసి కులాలపై ముఖ్యమంత్రి కెసిఆర్కు ప్రేమ ఉంటే రుణ దరఖాస్తు గడువును పెంచాలని, ఇందుకోసం జిల్లాకు చెందిన మంత్రి గంగుల కమలాకర్ చొరవ తీసుకుని ముఖ్యమంత్రిని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు.

# జమ్మికుంటలో ఘనంగా యోగా దినోత్సవం

## -- యోగతో మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం

## -- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:



యోగ సాధనతో మానసిక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గీత మందిర్లో అంతర్జాతీయ 9వ యోగా దినోత్సవంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు యోగ సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని, యోగా సాధన తో మానసిక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు, పట్టణ నిత్య యోగా సాధన వాసులు, వాసవి క్లబ్ సభ్యులు, కరాటే సుంకరి యాదయ్య శిష్యులు, బ్రహ్మ కుమారీస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను, అనారోగ్యానికి గురైన బాధిత కుటుంబాలను బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు. జమ్మికుంట వార్త పత్రిక విలేకరి బొనగాని యాదగిరి తల్లి కనకలక్ష్మి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, ఈనాడు విలేఖరి ఆకినపల్లి సంపత్ తండ్రి రాజేశ్వర్ రావు మృతి చెందగా దశ దిన కర్మ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరై పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. జమ్మికుంట మున్సిపాలిటీ 30 వార్డు కౌన్సిలర్ మద్ది లావణ్య అనారోగ్యానికి గురికాగా మద్ది లావణ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కోలుకుంటారని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా అలవర్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యం

## - సిద్దార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సిద్దార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన యోగా ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలంటే శరీరానికి వ్యాయమం అవసరమని అన్నారు. ఏకగ్రతతో యోగా చేసిన ప్రతి ఒక్కరికి ఆరోగ్య శక్తి పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు విద్యార్ధి దశనుండే యోగాను అభ్యసిస్తే వారికి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. విద్యార్థులు వేసిన వివిధ ఆసానాలు తమ ప్రతిభ పాఠవాలను చాటాయి. సూర్య నమస్కారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యోగా వలన మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అనారోగ్య సమస్యలు దూరమౌతాయని అన్నారు. తమ విద్యా సంస్థలలో చదువుతోపాటు అన్ని రంగాలలో ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారు. విద్యార్థుల పురోభివృద్ధికి తమ సంస్థ వెనుకంజ వేయదని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి స్కూల్ ప్రిన్సిపాల్ కో ఆర్డినేటర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల అరెస్టు సరికాదు

చొప్పదండి ప్రభాతవార్త:



అధికార పార్టీ మంత్రులు పలు సభలు సమావేశాలు ప్రారంభోత్సవాలకు వస్తున్న సందర్భంగా ప్రతి సారి కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులు అరెస్టు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజా పరిపాలన నడుస్తుందా... రాచరిక పరిపాలన నడుస్తుందా అని ప్రశ్నించారు. ఈ మేరకు కరీంనగర్లో మంత్రి కెటిఆర్ సమావేశాలు ఉన్నందున చొప్పదండి పోలీసులు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకోవడంతో వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంబోజి సునిల్, కిసాన్ సెల్ నాయకులు బోగ తిరుపతిగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కనుమల్ల రాజశేఖర్, తదితరులను పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.

# హరితహారం పేరుతో పేద రైతులకు మృత్యుహారం

## - ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్టారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం హరితహారం పేరుతో పేద దళిత బహుజనుల భూములు లాకుంటూ వారి జీవన విధ్వాంసానికి పాల్పడుతుందని తెలంగాణ హరితహారం, తెలంగాణ పేద రైతులకు మృత్యుహారంగా మారిందని బిజెపి కిసాన్మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు చొప్పదండి ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్టారెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద రైతులు రాజకీయ నాయకులు ఎకరాల కొద్ది భూములను అక్రమించారని ఆధారాలతో ఫిర్యాదు చేసిన ప్రభుత్వాధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రెక్కాడితే గాని, డొక్కడాని నిరుపేద గిరిజన రైతులను లక్ష్యంగా చేసుకుని వారి భూములలో హరితహారం నిర్వహించడం ప్రజలు రాజకీయ నాయకులు, మేదావులు, దళిత సంఘాలు ఖండించాలని కోరారు. మండలంలోని ప్రభుత్వ భూములు చెరువు శిఖం భూములు, ఎస్ఆర్ఎస్పి భూములను, భూస్వాములు, నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు కబ్జా చేస్తే వాళ్లకు కుర్చిలు వేసి రాచమర్యాదలు చేస్తున్నారని అన్నారు.బడా బాబులకు బంగారు హారం, పేదలకు మృత్యుహారంగా నిర్వహిస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ సమీయంలో కోరుట్ల వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో, పట్టణంలోని సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయ ఆవరణలో గ్రంథాలయ కమిటీ, ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే అసోసియేషన్, లిటిల్ జీనియస్ పాఠశాలల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు యోగాసనాలు, సూర్య నమస్కారాలు చేపట్టారు. భారతదేశ సంస్కృతి, యోగాతో ముడిపడి ఉందని, విశ్వ మానవాలికి ఆరోగ్యకర సంపదను యోగా రూపంలో అందించిన ఘనత భారతీయులదేన్నారు. వేల సంవత్సరాల నుండి భారతదేశంలో యోగ ఒక అంతర్భాగమని, యోగా అంటే చిత్తవృత్తి నిరోధమన్నారు. మానవుని అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తి కలియికనే యోగ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీసరి నర్సయ్య, పోతుగంటి శ్రీనివాస్,రాచమడుగు శ్రీనివాస్, దామోదర్, బండి మహదేవ్, రాధకృష్ణ, రాజేందర్, తిరుమల్, చెన్న విశ్వనాథం, సామల్ల మల్లేశం, సుతారి రాములు, గొడికె రాజు, రాధ, గంగమణి, పోతుగంటి వెంకటేశ్వర్లు, అల్లె రమేష్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.



**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : మండలంలోని సిరికొండ గ్రామంలోని పంచముఖ హన్మాన్ ఆలయంలో బీజేపీ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, గాంధారి శ్రీనివాస్, బద్రి సత్యం, వెంకటేశ్వర్‌రావు, మారుతి, ప్రతాప్, రాజేష్, తిరుమల్‌రెడ్డి రాజశేఖర్, అనీల్, నర్సయ్య, రాందాస్, సాయి, సురేష్‌లు పాల్గొన్నారు.

## తాళ్లచెరువు ఫుల్ ట్యాంక్ 40ఫీట్ల రోడ్డు అనుమతిని రద్దు చేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త**

తాళ్లచెరువు ఫుల్ టా ్యంక్ లెవెల్ లోపాల 40ఫీట్ల రోడ్డు వేయడానికి మున్సిపల్ నుండి ఇచ్చిన అనుమతిని రద్దు చేసి రోడ్డు పనులను నిలివేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ను సంప్రదించకుండా 40ఫీట్ల రోడ్డుకు పాలకవర్గం అనుమతించడం చట్టరీత్యా సరికాదని, ఈ రోడ్డుతో ఏర్పాటు చేయడంతో తాళ్లచెరువు ప్రమాదంలో పడుతుందన్నారు. కోరుట్లకు ప్రాణ దారమైన తాళ్ల చెరువు సుమారు 64ఎకరాల్లో విస్తరించి ఉందని, భూగర్భ జలానికి నిలయంగా ఉందని, 40ఫీట్ రోడ్డు వేయడానికి అనుమతి ఇస్తే మత్తడి లేకుండా పోతుందని, మత్స్యకారులకు ఇబ్బందులు ఎదు




రౌతాయన్నారు. తాళ్లచెరువు శికం భూమిలోని అక్రమ కట్టడాలు తొల గించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెన్న విశ్వనాథం, నాయకులు రాధ, సుతారి రాములు, రామయ్య, రాంబాబు, మహేష్, మనోహర్, చాంద్‌పాషాలు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరాలయంలో ఘనంగా పూజలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వ రాలయంలో ఆధా ్యత్మిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈసందర్భంగా అర్చకులు బీర్నంది నరసింహాచారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దేవాలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం చిన్నారులు చేపట్టిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శ్రీవేంకటేశ్వర భజన మండలి సభ్యులు ఆలయంలో భజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నిర్వాహకులు, భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థినీకి అభినందన

**కోరుట్ల, ప్రభాతవార్త**



ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియంకు చెందిన విద్యార్థినీ ఉమ్మెకుత ్సం హెచ్ఈసీ గ్రూప్‌లో 468మార్కులు సాధించి జగిత్యాల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా టాపర్‌గా నిలిచిన విద్యార్థినీని జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా సన్మానించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినీని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు రషీద్‌ఖాన్, అధ్యక్షుడు రహ్మాన్ ఉన్నిసా, ఖతీజ తుల్‌కబ్రలు అభినందించారు.

## కాల్వ నిర్మాణానికై బిక్షాటన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని 10, 11వ వార్డు ప్రజల ఇబ్బందిని తొలగించాలని, కాలువ నిర్మాణానికి మున్సిపల్‌లో నిధులు లేనందున కాల్వ నిర్మాణానికై 11వ వార్డు కౌన్సిలర్ దాసరి సునీతరాజశేఖర్‌లు భిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో మద్దుల చెరువు ద్వారా వచ్చే వరద నీటితో కాలనీలు జలదిగ ్భందలో చిక్కుకుపోతాయన్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నామన్నారు. కాలువ నిర్మించడానికిమ మున్సిపల్‌లో నిధులు లేవని తెలపడంతో ఇందుకు నిరసనగా కాలనీతో పాటూ పట్టణంలో జాతీయ రహదారివెంట భిక్షాటన చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాడవేని నరేష్, అలేఖ్యమురళి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జువ్వాడి జన్మదిన వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జువ్వాడి రత్నాకర్‌రావు ఆశయ సాధకుడు జువ్వాడి కృష్ణారావని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజల కష్టాలను ప్రభుత్వంకి తెలిసే విధంగా పోరాటం చేస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. అనంతరం పలువురు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుపాకుల భాజన్న, ఎంబేరి సత్యనారాయణ, మ్యాకల నర్సయ్యలత పాటూ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శివకేశవ ఆలయంలో దొంగతనం

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని అత్యంత ప్రసిద్ధి గాంచిన ప్రాచీన కాలం నాటి శివకేశవ ఆలయంలో దొంగలు పడ్డారు. ఆలయ పూజరులు బుధవారం ఆలయం తీయడానికి రావడంతో తాళాలు పగులకొట్టి ఉన్నాయి. పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి శివకేశవ ఆలయాన్ని సందర్శించి పూజారులతో మాట్లాడి విషయం తెల్సుకున్నారు. హుండిలో నగదు, కొన్ని ఇత్తడి రాగి పాత్రలు దొంగిలించినట్లు అర్చకులు తెలిపారు. పోలీసు అదికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పోలీసులను కోరారు.

## అర్చకులకు నియామక పత్రాలు అందజేత

**కోరుట్ల, ప్రభాతవార్త**



ధూప, దీప నైవేద్యం కింద మంజూరైన 20 దేవాలయ అర్చకులకు కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నియామకపత్రాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్చకు లందరు గండి హన్మాన్ ఆలయంలో వేద పారాయణం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఆలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నాడన్నారు. దేవాలయల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నందుకు గానూ ఎమె ్మల్యేకు అర్చకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ఆలయాల అర్చకులు పాల్గొన్నారు.

## బాలింతలకు అవగాహన


**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని ఐబిరోడ్-2, బోయవాడలోని అంగన్‌వాడీ కేం ద్రాల్లో ఎర్లీ చైల్డ్‌ఉడ్ ఎడ్యూకేషన్‌లో భాగంగా బాలింతలకు అవగాహన కల్పించినట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రేమలత తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ ప్రాథ మిక విద్యా కార ్యక్రమాల్లో భాగంగా అక్షర పరిచయం, పూర్వ గణితం, భాషా అభివృద్ధి, కథలు, డ్రాయింగ్, క్రాఫ్టింగ్‌పై తల్లులకు ప్రద ర్శనల ద్వారా వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు భాగ్యలక్ష్మి, రజిత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీపై అవగాహన సదస్సు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు హెచ్ఐవీ (ఎయిడ్స్)పై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ సునీతారాణి మాట్లాడుతూ హెచ్ఐవీ వైరస్ ఏ విధంగా సోకుతుందో, హెచ్ఐవీ సోసకుండా తీసుకోవాల్సిన జా గ్రత్తలపై విద్యార్థులకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ మల్లికార్జున్, ఎస్ఎస్‌కే మేనేజ్ సంతోష్, ఔట్ రీచ్ వర్కర్స్ విక్టర్, సంపూర్ణ, ప్రిన్సిపాల్ నీలి వాసవి, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ నరేస్, ఎన్ఎస్ఎస్ పీఓ మల్లికార్జున్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## మహిళ సంఘ సభ్యుల ఆదాయభివృద్ధి
# కార్యక్రమాలపై పరిశీలన

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలో వివిధ మహిళ సంఘాల సభ్యులు వివిధ రుణాలతో ఏర్పాటు చేసుకున్న వివిధ యూనిట్లను మండల సెర్ప్ ఎపియం పరిశీలించడం జరిగింది. బ్యాంక్ లింకేజి ద్వారా, స్త్రీనిధి రుణం ద్వారా మహిళ సంఘాల సభ్యులు రుణాలు తీసుకొని వారు ఏర్పాటు చేసుకున్న ఆయా యూనిట్ల పనితీరును, ఆదాయ, వ్యయాలను, మార్కెటింగ్ సదుపాయాలను వారిని అడిగి తెలసుకోవడం జరిగింది. ఎంటర్ప్రైజెస్ కింద తెలంగాణ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా వివిధ రుణాలు అందజేసి అవసరమైన యూనిట్లను పెట్టుకోవడానికి వ్యక్తిగతంగా ఒక లక్ష రూపాయల నుండి రూ.5 లక్షల వరకు బ్యాంక్ ద్వారా లేదా స్త్రీనిధి ద్వారా ఇవ్వడం జరుగుతుందని అందుకోసం సంబంధిత కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లేదా గ్రామ సమాఖ్య విఓఏలను సంప్రదించాలని తెలియజేయడం జరిగుతుందన్నారు. జిల్లాలోనే జగిత్యాల రూరల్ మండలంలో ఎక్కువగా మహిళ సంఘాల యూనిట్లు విజయవంతంగా నిర్వహిస్తున్నారని, ఇంకా కొత్త యూనిట్లు పెట్టు కోవడానికి సెర్ప్ ద్వారా అవకాశం కల్పించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఎల్ల. గంగ నర్సు, రాజన్న, ఎపియం వోదెల గంగాధర్, సిసిపి. గంగారాం, విఓఏలు సిహెచ్ స్వప్న, బి లౌక్య గ్రామ సమాఖ్య సభ్యులు పి. లత, యండి అస్మా సిహెచ్ మంగ, పోషమ్మ జమున తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. పిల్లలకు, తల్లులకు, యోగ చేయడం వలన కలిగే ప్రయోజనాలను లాభాలను వారికి తెలియ జేయడం జరిగింది. గర్భిణీలకు నార్మల్ డెలివరీ కావడానికి ఎలాంటి యోగాసనాలు చేయాలో వాళ్లకి తెలియజేయడం జరిగింది. పిల్లలకు వాళ్ల హైట్ పెరగడానికి కూడా ఏ ఆసనాలు ఉపయోగపడుతాయో ఆసనాలను చేపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ మమత పిల్లలు తల్లులు, అంగన్వాడీ టీచర్స్ ఆశాలు ఆయాలు పాల్గొన్నారు.

## టియూడబ్ల్యుజె డిమాండ్‌పై దిగొచ్చిన ఎమ్మెల్యే
### -జర్నలిస్ట్‌కు క్షమాపణలు చెప్పిన నరేంధర్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఇటీవల రెండు రోజుల క్రితం వరంగల్‌లో ఇంట ర్వ్యూ చేయడానికి వెళ్ళిన సీనియర్ జర్నలిస్ట్ గుంటి విద్యా సాగర్ ఫోన్, కెమెరా లాక్కొని నిర్బంధించిన తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేం ధర్ బేషరత్‌గా క్షమా పణలు చెప్పారు. జర్నలిస్ట్ గుంటి విద్యాసాగర్‌కు జరిగిన అవమానాన్ని సిరియస్‌గా పరిగణించిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూడబ్లు య్రజె) ఈ ఘటనపై స్పందిస్తూ 24గం.లలోపు ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ చేపట్టనున్నట్లు హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎట్టకేలకు దిగొచ్చిన ఎమ్మెల్యే నరేంధర్ టియూడబ్లు య్రజె రా ష్ట్ర, జిల్లా బాధ్యులతో చర్చించి, హుటహుటిన మంగళవారం సాయంత్రం సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టులకు బహిరంగ క్షమాఫణలు చెప్పకతప్పలేదు.

# పిఆర్సీ కమిటీని వెంటనే నియమించాలి

### జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఉద్యోగులకు, పెన్షనర్లకు రెండో పిఆర్సీ-2023 జూలై 1 నుంచి రావాల్సి ఉన్నందున వెంటనే పిఆర్సీ కమిటీని నియమించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తమ సంఘం తరపున ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ సోమవారం ఒక డిఏను విడుదల చేసినా, ఇంకా రెండు పెండింగులోనే ఉన్నాయన్నారు. మెడికల్ రియంబర్స్ మెంట్ బిల్లులు సత్వరం క్లియర్ చేయాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదురహిత వైద్య సేవలు అందించాలని, జులై 1 నుంచి మధ్యంతర భృతి ప్రకటించి, సంతృప్తి కరంగా ఫిట్మెంట్‌ను ప్రకటించాలని కోరారు. ఉద్యోగుల ప్రయోజనాల కోసం కృషి చేస్తున్న టీ ఎన్జీవో కేంద్రం సంఘం అధ్యక్షుడు మామిల్ల రాజేంధర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ పెన్షనర్స్ ప్రయోజనాల కోసం కృషి చేస్తున్న టిపిసిప రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్యకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యో గులకు, ఉపాధ్యాయులకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇచ్చింద్రు, కానీ పెన్షనర్స్‌కు సైతం ఇప్పటికైనా తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, అసోసియేషన్ అధ్యక్షుడు పిసి హన్మంత్‌రెడ్డి, రఘుపతి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షుడు వి. ప్రకాష్, సత్యనారాయణ, అశోక్‌రావు, బి. రాజేశ్వర్, పబ్బా శివా నందం, రాజ్‌మోహన్, సైఫోద్దిన్, గంగారెడ్డి, గంగాధర్, బి. కరుణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

వెల్గటూర్,ప్రభాతవార్త :



అంతర్జాతీయ తొమ్మిదవ యోగా దినోత్సవం వేడుకలు బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి బత్తుల భూమయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా శిక్షణతో విద్యార్థులలో ఏకాగ్రత, మంచి ఆలోచన విధానం పెంపొంది ఉన్నత లక్ష్యాలు సాధించ వచ్చని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు పాఠశాలలోని వేదికపై తెలంగాణ రాష్ట్ర పిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఎంఇవో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రొఫెసర్ జయశంకర్ ప్రణాళికల వల్ల, ఆలోచన విధానం వల్లనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని ఆయన గుర్తు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య సూక్ష్మ వ్యాయామం, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యాన్యం అనే అంశాలను విద్యార్థులకు వివరించి సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు టి. పద్మలత, ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య, ఉపాధ్యాక్షులు రాకేష్, స్వాతి, పద్మ, లావణ్య, రాజేశ్వరి, విమల, పర్వీన్, రేఖ, రాజేష్, లచ్చయ్య, శ్రీనివాస్, సతీష్, రాజ్‌కుమార్, వెంకన్న, ఓఎస్ రాజేంధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలో అంతర్జాతీయ యోగ దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిపై యోగసనాల ఉచిత శిక్షణ గత 2నెలలుగా యువతకు ఇస్తూ మెట్‌పల్లి మహావీర్ స్విమ్మింగ్ ఫూల్‌లో అందిస్తున్నారు. ఈ మేరకు ప్రముఖ యోగ గురూజీ, సైకాలజిస్ట్ డా. జి. రాజరతా ్నకర్ శిక్షకులు మాట్లాడుతూ ప్రపంచ యోగ దినోత్సవంను పురస్కరించుకుని నీటి పై వేసే యోగసనం ఉదయం మెట్‌పల్లి స్విమ్మింగ్ ఫూల్‌లో వేసినట్లు తెలిపారు. నీటిపై అసనాలు వేసే కార్యక్రమం జగిత్యాల జిల్లాలో ఇక్కడే మొట్టమొదటిది అని కోరుట్ల నియోజకవర్గంలో మెట్‌పల్లిలో చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాతాజీ లావణ్య, చెట్లపల్లి సుఖేంధర్‌గౌడ్, సాయి కృష్ణ, నరేష్, ఆశోక్, ఓం ప్రకాష్, గంగాధర్, రామస్వామి, జీవన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ స్టేడియంలో...**

అంతర్జాతీయ యోగ దినోత్సవంను పురస్కరించుకుని పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో యోగ గురువు బాలయ్య ఆధ్వర్యంలో బుధవారం యోగ ఆసనాలు ఘనంగా వేశారు. ప్రతి రోజు యోగసనాలు వేయవలెనని తెలిపారు. యోగా వేసినచో హాస్పిటల్‌కి వెళ్ళవలసిన అవసరం లేదని తెలిపారు. ఒక ఆరగంట యోగ కొరకు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోహర్ తుక్కారం, గంగుల సంతోష్, ఆల్ రౌండర్ గంగాధర్‌లు పాల్గొన్నారు.

## కోటిలింగాల ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం

వెల్గటూర్,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ఆలయ కమిటీ చైర్మన్ పదిరా నారాయణ రావు, అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వ హించారు. మండల దీపదూప నైవేద్య అర్చక సంఘం ఆలయ అర్చకులుతో కలిసి గోదావరి నదికి పూజ కార్యక్రమాలు నిర్వహించి, నది జలాలతో పార్వతి కోటేశ్వరస్వామికి అర్చకులు సామూహికంగా జలాభిషేకం నిర్వహించారు. సిఎం కెసిఆర్, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆద్యాత్మికతను అలవాలంగా వెలుగు వెలుగిన దేవాలయాలు సమైక్య పాలనలో చీకట్లు అలుము కున్నాయని, పట్టించుకునే పాలకులు లేక ప్రాశస్త్యాన్ని కోల్పోయే స్థితికి చేరుకున్నాయి కానీ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పునర్జీవం పోశారని అన్నారు. చిన్నగుడి నుంచి పెద్ద ఆలయం వరకు ధూపదీప నైవేద్యం పథకాన్ని వర్తింపజేసి వెలుగులు నింపారని కొని యాడారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ఈవో కాంతా రెడ్డి, ధూపదీప నైవేద్యం మండల అధ్యక్షుడు రాజశేఖర్‌శర్మ, కట్నాపల్లి కృష్ణశర్మ, కొండపల్లి శరత్ బాబు, వకులా భారణం నరసింహ స్వామి, వెంకటేష్, అరుట్ల రంగచార్యులు, వుంజలి పవన్‌కుమార్, తిరుకోవెల ఆళ్వారు స్వామి, సింహాచలం రాములు, మఠం విజయ్ కుమార్, గన్నేరు వరం కిష్టయ్య, కందూరి మనోహర చారి, తిరుణహరి రవీంధర్, దేవాలయ అర్చకులు సంజీవ్, నాగరాజు, అన్వేష్, కార్తిక్, ఆలయ సిబ్బంది మధుకర్, లక్ష్మీనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



యోగ డే ను పురస్క రించుకుని పట్టణం లోని శ్రీ సాయి శ్రీనివాస మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యులు, ఎల్ఐసి పాలసీ దారులకు, ఏజెంట్లకు బుధవారం ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారికి షుగర్, బిపి పరీక్షలు నిర్వహించి తగు సూచలను చేసి అవసరమైన మందులను అందజేశారు. కాగా సుమారు 500మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిఎండి డా.బెజ్జారపు శ్రీనివాస్, ఎల్ఐసి అసిస్టెంట్ బ్రాంచ్ మెనేజర్ బాల నర్స య్య, వైద్య సిబ్బంది డా.శేఖర్, సిబ్బంది సుజాత, మనీషా, సింధూజ, ముబిన్, సోహైల్, సాగర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఇటి ్ట కార్యక్రమానికి క్లబ్ జిల్లా సెకండ్ గవర్నర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరు కాగా నూతన అధ్యక్షుడిగా నోముల రంజిత్‌రెడ్డి, సెక్రటరిగా రెబ్బటి రాజశేఖర్‌యాదవ్, ట్రెజరరీగా రాడే ఆశోక్, ఉపాధ్యక్షుడిగా పుప్పాల నర్స య్య, గూడ అనంతరెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో లయన్స క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో లయన్స్‌క్లబ్ యొక్క సేవలను విస్తరింపజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజినల్ చైర్మెన్ శివ శ్రీనివాస్, జోనల్ చైర్మెన్ గంగుల మురళి, బుర్ర మధుసూదన్‌రెడ్డి, బద్రిశం, ప్రస్తుత అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి, అలిశెట్టి మోహన్, నాంపల్లి రమేష్, జింక శ్రీనివాస్, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అధ్యాత్మిక దినోత్సవం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలం లోని వెల్లుల్ల- రాంచంద్రంపేటలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్స వంను పురస్క రించుకుని బుధవారం రామభక్త ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర ్భంగా పురోహితులు యజ్ఞం, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి, మాజీ ఎంపిటిసి ఆకుల లింగారెడ్డి, జయంతి, సంటి సురేష్, కొప్పెల రాములు, నీలి గంగారెడ్డి, మంచాల జలపతి, క్యాస హరీష్, అంజలి, మంతెన శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా బుధవారం తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్స వం పురష్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయి, ఎంపిటిసి లక్ష్మి, కార్యదరి ్శ ప్రవీణ్, అంగన్‌వాడీ, ఆశాలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా కనుక సంజీవ్

మల్లాపూర్ - ప్రభాతవార్త :




మల్లాపూర్ మండల లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం మండల కేంద్రంలోని వాసవి మాతా ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగింది. కాగా క్లబ ్ నూతన అధ్యక్షుడిగా కనుక సంజీవ్, కార్యదర్శిగా తోట రాజరెడ్డి, కోశాధికారిగా ఎర్రి జైపాల్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కమిటిని అధికారులు, ప్రముఖులు, నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి రెండవ వైస్ డిస్టిక్ గవర్నర్ సింహరాజు కోదండ రాములు హాజరై మాట్లాడుతూ 210 దేశాలలో 14లక్షల మంది లయన్స్‌క్లబ్ సభ్యులతో అంతర్జాతీయ లయన్స్‌క్లబ్ సేవా సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు సేవా కార్యక్రమలు నిర్వహిస్తుందని తెలిపారు. పేద గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య రక్షణ విద్యా కార్యక్రమాలు ప్రధాన ధ్యేయంగా క్లబ్ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం క్లబ్ నూతన అధ్యక్షుడు సంజీవ్ మాట్లాడుతూ మల్లాపూర్ మండల క్లబ్ సేవలు జిల్లాలోనే మొదటి స్థానంలో ఉంచుతానని వీలైనన్ని సేవ కార్యక్రమాలు చేసి క్లబ్ సేవలు గ్రామ గ్రామాన అందేలా చూస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీంధర్, ఎంపిడిఒ రాజశ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ కమీషనర్ గంగుల సంతోష్‌కుమార్, ఎంపిఒ జగదీష్, ఈఒ భూమేష్, ఎస్సై నవీన్‌కుమార్, ఏఒ లావణ్య, డిస్ట్రిక్ చైర్‌పర్స న్ డా.దిలిప్‌రావు, వడ్డేపల్లి శ్రీనివాస్, మోర బద్రిశం, డా.స్వామి, ఎండి రఫీ, బోయిని సిద్దయ్య, తోట శ్రీనివాస్, నర్స య్య, సిరిపురం రవీంధర్, ముత్యాల రమేష్, కాటిపెల్లి ఆదిరెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ అమరవీరులను గౌరవించండి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా అమరవీరుల సంస్మరణను పురష్కరించుకుని నేడు జరగనున్న జగిత్యాల జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశంలో గల్ఫ్ దేశాలలో అమరులైన తెలంగాణ కార్మికులకు సంతాపం తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతూ గల్ఫ్ జెఎసి బృందం బుధవారం మల్లాపూర్ మండల కేంద్రంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500కోట్ల వార్షిక బడ్జెట్ కేటాయించాలని, ప్రవాసీ బారతీయభీమా యోజన అనే రూ.10లక్షల విలువైన ప్రమాద భీమ పథకంతో సమాజ మరణంను కూడా చేర్చాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ జెసి ప్రతినిధులు అట్టిపెల్లి ఆదిరెడ్డి, ఏశాలు, సోమేష్, పల్లికొండ రమేష్, గోపిడి రవీంధర్‌రెడ్డి, పల్లికొండ రమేష్, ఉప్పులూటి రాజేంధర్, నాయకులు క్యాతం సురేష్‌రెడ్డి, కోమ్ముల సంజీవ్‌రెడ్డి, నాగరాజు, మేకల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ల కోసం కరపత్రాలతో ప్రచారం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పట్టణంలో దోస్త్ ద్వారా అడ్మిషన్ల కోసం కరపత్రాలతో బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది సంయుక్తంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంతో పాటు ప్రైవేట్ ఆటోలపై, కరెంట్ స్థంబాలపై, షాపులపై, గోడలపై ప్రచార పత్రాలను అతికించారు. 2023-24 విద్యా సంవత్స రానికి గాను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఆడ్మిషన్లు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది లక్ష్మినారాయణ, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

### -దీప, దూప నైవేద్య పథకం ప్రోసిడింగ్ కాపీలను పుజారులకు అందజేత

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరు కుంటూ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మెట్‌పల్లి మండలంలోని గండి హనుమాన్ దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీప దూప నైవేద్యం పథకం కింద మంజూరు చేయబడిన 20దేవాలయాల ప్రోసిడింగ్ కాపీలను దేవాలయ పుజారులు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో ఆదాయ వనరులు లేని ప్రాచీన చారిత్రాత్మక దేవాలయంలో నిత్య దూప దీప నైవేద్యం పెట్టేవారు లేక ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నావని తెలిపారు. నెలకురూ.2500 చొప్పున అందులో రూ.1500 అర్చక స్వామికి, రూ.1000 దీప దూప నైవేద్యంకు ఆర్థిక సాయం అందించ నున్నట్లు తెలిపారు. 2014సం.లో తెలంగాణ రాష్ట్రం ఆవి ర్భావిం చాక అట్టి అర్థిక సాయంను ఆల యాలకు వర్తింప జేయడమే కాకుండా నెలకు అందించ నున్నట్లు తెలిపారు. అలాగే రూ.2500ను రూ.6వేలకు పెంచడం జరిగింద న్నారు. ఇట్టి పథకంను గ్రామంలో ఉండే దేవాలయాలతో పాటు మండల జిల్లా నగరాలలో ఉన్న దేవాల యాలక కూడా వర్తింపజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ సుజాత, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, సర్పంచ్ అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ.జయశంకర్‌కు ఘన నివాళులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తెలంగాణ సిద్దాంత కర్త ప్రొ.జయశంకర్ వర్ధంతిని పురష్కరించుకుని పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు పూలమాల వేసి బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొ.జయశంకర్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆడుగుజాడల్లో, ఆలోచన సరళిలో నడవాలని పిలుపునిచ్చారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళుర్పించారు. ఈ కార్యక్రమాల్లో మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్స న్ రాణవేని సుజాత సత్యనారాయణ, కో ఆప్స న్ సభ ్యలు, టిఆర్ఎస్ నాయకులు, కార ్యకర్తలు పాల్గొన్నారు.



విశ్వబ్రహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో...

తెలంగాణ సిద్దాంత కర్త ప్రొ.జయశంకర్ వర్ధంతిని పురష్కరించుకుని మెట్‌పల్లి విశ్వ బ్రహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో పట్టణం లోని బస్టాండ్ సమీపంలో డివైడర్ ముందు భాగంలో ప్రొ.జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాటుకు హామీ ఇచ్చిన ఎమెమల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అట్టి స్థలంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి బుధవారం ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్స న్ సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, మను మయ సంఘ అధ్యక్షుడు పులిమామిడి చంద్రయ్య, రాష్ట్ర అర్గనైజర్ సెక్రటరి నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, కోటగిరి దశరథం, శంభోజు శ్రీధర్, శ్రీరామోజి ప్రవీణ్, కలికోట లక్ష్మణ్, శ్రీరామ్‌ప్రసాద్, గాలిపెల్లి నాగరాజు, గద్దె రాజేంధర్, కోటగిరి తిరుమల్, తాడూరి శ్రీనివాస్, వంగల మహేంధర్, మారోజు సురేష్, శ్రీపాద సతీష్, హరీస్, ఉప్పుల రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో 56 దేవాలయాలకు ధూపదీప నైవేద్యాలు

**- రాజన్న ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం**

**-పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్‌బాబు**

వేములవాడ, ప్రభాతవార్త :



నియోజకవర్గంలో ఇప్పటి వరకు 56 దేవాలయాలకు ధూప దీప నైవేద్యాలు జరుగుతున్నాయని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని బుధవారం ఎమ్మెల్యే రమేష్‌బాబు దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సీఎం కేసీఆర్ ఆరోగ్యంగా ఉండి రాష్ట్రానికి ఇంకా ఎన్నో సేవలు చేయాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా అర్చకులకు ధూప దీప నైవేద్య ఆర్డర్ కాపీలను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం అన్ని మతాల వారికి తగు ప్రాధాన్యత ఇస్తున్నారని ధూప దీప నైవేద్యం 6 వేల నుండి 10 వేల వరకు పెంచడం హర్షనీయమన్నారు. తెలంగాణ రాకముందు దేవాలయాలు ఎలా ఉండే నేడు ఎలా ఉన్నాయో గమనించాలన్నారు. మధ్య మానేరు నుండి 16 కోట్లఒ గుడి చెరువుకు లిఫ్ట్ వేసుకున్నామని, 125 కోట్లతో చుట్టూ రింగ్ రోడ్డు వేసుకున్నామని పట్టణ వాసులకు మరియు భక్తులందరికీ ఉపయోగపడేలా చేశామని గుడికి సంబంధించిన 4 ఎకరాలు తీసుకొని 100 పడకల ఆసుపత్రి నిర్మించుకున్నామన్నారు. గుడి చెరువు పక్కన 30 ఎకరాలు దేవాలయానికి అప్పగించామని బద్దిపోచమ్మ తల్లి దేవాలయానికి 18 కోట్లతో ఒక ఎకరం స్థల సేకరణ చేశామని త్వరలోనే మంత్రి కేటీఆర్ బంగారం లాంటి బోనాల మండపం నిర్మాణానికి భూమిపూజ చేస్తారని, అలాగే శివార్చన చేసుకునే స్థలంలో శాశ్వత ప్రదర్శన వేదికను నిర్మించబోతున్నామని దానికి మంత్రి భూమిపూజ చేస్తారన్నారు. 100 కోట్ల పనులు ప్రారంభోత్సవాలు, భూమిపూజలు చేసుకోవడం జరుగుతుందని, ఇది ప్రతిపక్షాలకు కనబడడం లేదని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. దేవాలయ అభివృద్ధికి నాలుగు వందల కోట్లు దేవాదాయశాఖ నుండే నిధులు మంజూరు కావాల్సిన అవసరం లేదని అన్ని శాఖల నుండి నిధులు మంజూరు అయ్యాయని పనులు పూర్తి అయ్యాయని మిగిలినవి ఇంకా పూర్తి కాబోతున్నాయన్నారు. అభివృద్ధిలో ఎవరూ నష్టపోకూడదనే ముఖ్య ఉద్దేశ్యంతో కొంత సమయం ఆలస్యమైనా వారితో చర్చించి వారిని ఒప్పించి అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరణ్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపిపి చంద్రయ్యగౌడ్, కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాసరావు, బింగి మహేష్, మారం కుమార్, సిరిగిరి చందు, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అంతర్జాతీయ యోగా దినోత్సవ ఉత్సవం బుధవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని నాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా ఉత్సవం నిర్వహించారు. యోగా దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినిలు యోగా ఆసనాలు వేసి యోగా సాధన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు పాఠశాలలో యోగా దినోత్సవ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. పలు పాఠశాలలో నిర్వహించిన ఉత్సవాలలో ఆయా పాఠశాలల ప్రధానో పా ధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని చందుర్తి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్మారక స్థూపం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జయశంకర్ ఎంతగానోకృషిచేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం యొక్క ఆవశ్యకతను తెలంగాణ సమాజానికి తెలియజెప్పి నిధులు, నియామకాలు, నీళ్ల గురించి తెలంగాణ సమాజం నష్టపోయిన విషయాన్ని తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం యొక్క ఆవశ్యకతను ఉవ్వెత్తున సాగడానికి కృషిచేసిన జయశంకర్ సేవలు మరువలేనివన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కంకణబద్ధులై ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ దుమ్ము ఆనంద్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరాటి మల్లిక్, సింగిల్విండో డైరెక్టర్ మొగిలి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిరికొండ మల్లయ్య, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ లింగాల మల్లయ్య, పోతరాజు తిరుపతి, రాజు, రవీందర్, శిలుముల గోపాలస్వామి, మర్రి రాములు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**- ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ విజయ**

**- గురుకుల పాఠశాలలో వాయిస్ ఫోర్‌పై బాలికలకు శిక్షణ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:




బాలికలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయలు పిలుపునిచ్చారు. సఖీ ఆధ్వర్యంలో వాయిస్ ఫోర్‌పై బుధవారం గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిరిసిల్ల జిల్లా స్థాయిలోని ఐదు గురుకుల పాఠశాలలకు చెందిన ఒక్కొక్క పాఠశాలకు చెందిన 20 మంది బాలికలతో వంద మంది బాలికలతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికలలో నాయకత్వ లక్షణాలు, నైపుణ్య సామర్ధ్యం, జీవన నైపుణ్య లక్షణాలు, ఇంగ్లీష్ సామర్ధ్యంలో మంచి పట్టు సాధించాలని, తదితర అంశాలపై శిక్షణ ద్వారా వివరించారు. పది రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో సఖీ కోఆర్డీనేటర్ మేధా, నిఖి హగ్దే, సౌదా గిప్త, ప్రోగ్రాం అధికారి దీనిషా, కౌన్సిలింగ్ నిర్వాహకులు సౌదా, ప్రిన్సిపాల్ నిర్మలతో పాటు ఉపాధ్యాయ బృందం, బాలికలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగినట్లు దివాకర్ అనే యువకుడు తెలిపాడు. ఒక్కొక్క బస్తా 44 కిలోలకు తూకం వేసి రైతులకు 42 1/2 కిలోలకు మాత్రమే లెక్క కట్టి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇదిలా ఉండగా రైస్‌మిల్‌లో తరుగు పేరిట కట్ చేస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామానికి చెందిన యువకుడు దివాకర్ ఆరోపించారు. ఒక్కొక్క బస్తా పైన రైతు కిలోన్నర నష్టపోతున్నాడని తెలిపారు. రైతుల నష్టంపై సింగిల్విండో కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.




## దశాబ్ది వేడుకల్లో జిల్లా ప్రగతిని చాటేలా లఘు చిత్రాల నిర్మాణం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో అభివృద్ధిని ప్రజలకు తెలియజేసేందుకు జిల్లా సమాచార శాఖ పది నిమిషాల నిడివిగల 5వీడియె డాక్యుమెంటరి నిర్మించి ప్రత్యేకతను చాటుకుంది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లా పౌరసంబంధాల అధికారి మామిండ్ల దశరథం విడియో డాక్యుమెంటరిలను నిర్మించారు. దళితబంధు, వైద్యం, వేములవాడ మున్సిపాలీటి, విద్య ప్రగతిపై జిల్లాలో ఆశాఖల క్షేత్ర ప్రగతి వివరిస్తూ ప్రజలను ఆకర్షించేలా వీడియో డాక్యుమెంటరీ నిర్మించారు. స్క్రీప్ట్‌తో వాయిస్ ఓవర్ కూడ డిపిఆర్‌వో మామిండ్ల దశరథం స్వయంగా అందించడం విశేషం. వీడియో డాక్యుమెంటరీలకు మంచి స్పందన లభించింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రజలదరికి తెలిసేలా ప్రదర్శించడం జరిగిందన్నారు. వీడియో రుపకల్పనకు కాపిల్ల నరేష్, జెఎస్ ఆరవింద్, వాసం వెంకటేశ్‌లు సహకారం అందించగా కెమరామోన్ జాన దయనంద్, సిద్దుల శ్రీనివాస్, ఎడిటింగ్ బాధ్యతలు అనంద్ నిర్వర్తించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిర్మాత ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని మంథని స్వర్ణకారసంఘం అద్యక్షుడు గుండోజు ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక స్వర్ణకారసంఘం కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో తొలిదశలో మలిధశలో జయశంకర్ కీలక పాత్ర పోషించారని ఆయన చూపిన మార్గంలో తెలంగాణ యువత నడుచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో స్వర్ణకారం సంఘం ప్రధాన కార్యదర్శి సిరికొండ నాగన్న, పూసాల బాలాజీ, వంగల తిరుమలేశ్, కొమురోజు వేణు, కందుకూరి రామూర్తి, ప్రవీణ్ తోరత్, బొల్లంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ ఎస్ఐగా విజజయేందర్ ఇటీవల బాధ్య తలు చేపట్టిన సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం బుధవారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సత్కరిం చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉన్నారు.

## మానవాళి మనుగడకు.. యోగా అమృత బిందువు... ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నేటి ఉరుకుల, పరుగుల ఆధునిక సమాజంలో మానవాళి మనుగడ సంపూర్ణ ఆరోగ్య ంతో ముందుకు సాగాలంటే యోగా మానవ జీవితాలకు అమృత బిందువుగా పనిచేస్తుందని ప్రతిరోజు ఉన్న 24గంటల సమయంలో అరగంట సమయం కేటాయించి ఎవరి ప్రాణాలకు వారే, ఎవరి ఆరోగ్యాలకు వారే బాధ్యతలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అన్నారు. యోగా కార్యక్రమాలలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పాల్గొనగా, జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, అయ్యప్ప గురుస్వామి సిరిమల్లె జయేందర్ గురుస్వామి, పలువురు బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.



**ఉపాధి కూలీలకు యోగా... ఆరోగ్యానికి ధీమా..** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామపంచాయితీలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో గ్రామ కార్యదర్శి జయేందర్, మెట్ల ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ తీసుకోవల్సిన జాగ్రత్తలపై కూలీలకు పలు సూచనలు చేసారు. ప్రతినిత్యం కూలీ పనులు చేసేవారు కానీ, వ్యవసాయం చేసేవారు కానీ ఒక అరగంట పాటు యోగా సాధన చేయడం ద్వారా మనిషికి మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని, అత్మబలం దృడపడుతుందని కూలీలకు వివరించారు. యోగా ఉపాధి కూలీలకు నిత్య జీవితంలో ఆరోగ్య ధీమాగా నిలబడుతుందని, యోగాను నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచనలు చేసారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్
- గట్టుదుద్దనపల్లి ఆలయంలో ఎమ్మెల్యే రసమయి, సుడా చైర్మన్ జివిఆర్ ప్రత్యేక పూజలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట చేస్తుందని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా గట్టుదుద్దనపల్లి ప్రసన్నఆంజనేయస్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు పాల్గొని హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజల అభివృద్ధి కానీ, దేవాలయాల అభివృద్ధిని పాలకులు పట్టించుకోకపోవడంతో పూర్తిగా దేవాలయాలు నిదారణకు గురయ్యాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక నీళ్లు నిధులు నియామకాలు ఏవిధంగా అయితే కొట్లాడి సాధించుకున్నామో, తెలంగాణ వచ్చాక మొదటినుంచి కూడా కాకతీయులు, శాతవాహనుల కాలంనాటి పురాతనమైన దేవాలయాలు శిథీలావస్థకు చేరినప్పటికీ పట్టించుకున్న పాపాన లేరని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప దైవ భక్తుడు కాబట్టి పురాతనమైన దేవాలయాలను పున: ప్రతిష్టాపన చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచ చరిత్రలోనే అతితక్కువ కాలంలో యాదాద్రి దేవాలయాన్ని గొప్పగా నిర్మించికొని తెలంగాణలోనే తలమానికంగా నిలిచిందన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కోటి పదిలక్షలతో, మానకొండూర్‌లో మహాంకాళీ దేవాలయం, పచ్చునూర్‌లో దేవాలయం అభివృద్ధి



చేసుకున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా దేవాలయంలో పూజారులకు జీతం ఇస్తున్న సర్కార్ కేసీఆర్ అన్నారు. మచ్చగిరి దేవాలయం వద్ద ముప్పై అడుగులు విగ్రహం, రెండో కొండగట్టుగా ప్రసిద్ధిగాంచిన గట్టుదుద్ధనపల్లి ప్రసన్న ఆంజేనేయస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ముందుగా దేవాలయానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, గ్రామసర్పంచ్ దేవ సతీష్‌రెడ్డి, రోడ్డ పృథ్వీరాజ్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, గట్టుదుద్ధెనపల్లి సోసైటీ చైర్మన్ రాధాకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, కనకం శంకర్, గుర్రం కిరణ్, దండబోయిన శేఖర్, బిఆర్ఎస్ నాయకులు, దేవాలయ పూజారులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు అంత దగా.. ప్రజల్లో చైతన్యం రావాలి

- బీసీల ఇబ్బందులు మంత్రికి తెలియవా..? మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014కు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దళిత ముఖ్యమంత్రి పేరుతో అంత దగా చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజలను దగా చేస్తున్నారని, కల్వకుంట్ల కుటుంబ నిజాస్వరూపాన్ని ప్రజలు గమనించి వారిలో చైతన్యం తెచ్చుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం ప్రభాకర్ గౌడ్ బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నం ప్రభాకర్ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న మాయల గారడిపై తీవ్రంగా దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం కేసిఆర్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని, ప్రజల ఆశలను వమ్ముచేసినప్పటికి మరోసారి ప్రజలను వంచించడానికి దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పొన్నం ఆగ్రహం వ్యక్తం చేసారు. తొమ్మిదేళ్ళ పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసి సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరుగుతుందని పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 శాసనసభ నియోజకవర్గల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసిఆర్ దళితబంధు పేరుతో వారిని మరోసారి దగా చేసారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసిఆర్ కుటుంబం ఆయన చంచగాళ్లు తప్ప రాష్ట్రంలో ఎవరు బాగుపడలేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కేసిఆర్ నిజస్వరూపాన్ని చూసి ప్రతి ఓటరు మార్పు కోరుకుంటున్నారని ఆ మార్పు దేశానికే దిక్సూచిగా ఉంటుందని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు.

**బీసీ ఇబ్బందులు మంత్రి గంగులకు తెలియవా..?**

బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయలతో లబ్దిపొందాలనుకునేవారు ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా తహసిల్దార్ ధృవీకరించిన కుల, ఆదాయ పత్రాల కోసం నిరుద్యోగ యువతి, యువకులు ఎమ్మార్వో కార్యలయాల చుట్టు తిరుగుతున్న విషయం బిసి మంత్రి గంగుల కమాలాకర్ తెలియదా..? అని పొన్నం ప్రభాకర్ తీవ్రంగా దుయ్యబట్టారు. సర్టిఫికెట్ల కోసం యువతి, యవకులు రాత్రి 9-10గంటల వరకు ఆఫీసుల చుట్టు తిరుగుతున్న విషయం సంబంధిత మంత్రికి తెలియకపోవడం సిగ్గుచేటని అన్నారు. రెవెన్యూ అధికారులు ఒకవైపు సర్వర్ డౌన్ ఉండి సర్టిఫికెట్లు అప్లోడ్‌కు ఇబ్బందులు పడ్డారని చాలా మంది దరఖాస్తులు చేసుకోలేకపోయారని పొన్నం ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు కింద పేద, సన్నకారు, చిన్నకారు రైతులు, రెండు గుంటల నుండి 10ఎకరాల లోపు ఉన్న రైతులతో పాటు వందలాది ఎకరాలు ఉన్న భూస్వాములకు 2021 తర్వాత తహసిల్దార్ ధృవీకరణ చేసిన ఏ సర్టిఫికెట్లు చూసి లక్షలాది రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నారు కదా.. నిరుపేదలైన బిసి బిడ్డలకు లక్షల రూపాయలు ఇవ్వడానికి ఇన్ని నిబంధనలు అవసరమా అని మంత్రి గంగుల కమాలాకర్‌ను పొన్నం ప్రభాకర్ సూటిగా ప్రశ్నించారు. ఇటీవల గంగుల కమాలాకర్ తనను అవుట్ డేటెడ్ నాయకుడనని విమర్శలు చేసారని, నేను మచ్చలేని నాయకుడనని, పార్టీ మారింది గంగుల కమాలాకర్ అని ఆయన అన్నారు. గంగుల కమాలాకర్ దిగజారుడు విమర్శలు మానుకోవాలని పొన్నం సూచించారు. నాపై ఎలాంటి ఆరోపణలు రాలేదని, నేను నిప్పులాంటి నాయకుడనని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేసారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కిసాన్ మోర్చా నాయకులు పత్తి కృష్ణారెడ్డి, బాలసాని రమేష్, గూడెపు సారంగపాణి, సంపత్, సాయిని రవి, సుంకరి రమేష్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## కొండగట్టులో ఘనంగా ధార్మిక ఆధ్యాత్మిక దినోత్సవం

- సిఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయంలో ధార్మిక ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ హాజరై శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శ్రీ స్వామివారి మూల విరాట్ కు ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హోమాలు జరిపించారు. అనంతరం ఆలయ రాజగోపురం ముందు నిలువెత్తు సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే రవి శంకర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కొండగట్టు ఆలయ ఏవో టంకశాల వెంకటేష్, మల్యాల జడ్పిటిసి రామ్ మోహన్ రావు, మల్యాల, ముత్యంపేట సర్పంచులు మిట్టపల్లి సుదర్శన్, బద్దం తిరుపతి రెడ్డి, కొండగట్టు ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ మారుతి స్వామి, మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి, ఆలయ ఏఈవో శ్రీనివాస్, సూపరింటెంట్లు శ్రీనివాస్ శర్మ, సునీల్, సంపత్, జెమిని శ్రీనివాస్, ధర్మేందర్‌తో పాటు ఆలయ అర్చకులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## రైతులు స్వల్పకాలిక పంటలతో ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంభించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రస్తుత వానకాల సీజన్‌లో ఇప్పటి వరకు వర్షాలు కురవనందున రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో రైతులు పంటల రకాల ఎంపికతో పాటు ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంభించాల్సిన అవసరం ఉందని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి పాక సురేష్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ.... ఇప్పటికే వర్షాలు ఆలస్యం కావడం వల్ల రైతులు పంటల సాగుపై సూచనలను పాటించాలని, అధిక శాతం రైతులు వర్షాలు కురుస్తేనే నారు పోసే అవకాశం నెలకొందని, ఇందుకోసం వ్యవసాయ శాఖ అందజేస్తున్న సూచనలను రైతులు పాటించాలని కోరారు. 115 నుండి 125 రోజుల్లో పంట చేతికి వచ్చే సన్న రకాలైన ఎంటియు 1001, జేజిఎల్ 1798, 24423, బతుకమ్మ రకాలను సాగు చేసుకోవాలని అన్నారు.

**ప్రత్యామ్నాయ సాగు పద్ధతులను అవలంభించాలి....:** రైతులు ఇంటి వద్దనే విత్తనాలు మండే కట్టుకుని 2,3 రోజుల్లో మొలక వచ్చిన తర్వాత దమ్ము చేసి పొలంలో వెదజల్లాలి, దున్నిల పొలంలో నీళ్ళు నిలువ లేకుండా చూడాలని, అధిక నీరు పారించకుండా పలుచగా పాటించినట్లయితే విత్తనాలు కుళ్ళి పోకుండా మొలకెత్తే అవకాశం ఉంటుందన్నారు.

**రైతు వేదికలు పంచాయతీల వద్ద డ్రం సీడర్లు...:** రైతులు డ్రం సీడర్ పద్ధతిలో పంటల సాగుపై దృష్టి సారించాలని, వర్షాలు ఆలస్యమైనందున రైతులు గ్రామ పంచాయతీ రైతు వేదికల వద్ద అందుబాటులో ఉన్న వాటిని అద్దెకు తీసుకుని వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని రైతులు వ్యవసాయం విస్తీర్ణ అధికారులు అందిస్తున్న సలహాలను, సూచనలను పాటించి వానకాలం పంటలను సాగు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ కోరారు.

## కుల మతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే ప్రభుత్వ పాలన

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కుల, మతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, అన్ని వర్గాల సంక్షేమం దిశగా ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పెద్దపల్లి పట్టణంలోని పెద్ద మసీద్‌లో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ప్రార్థన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌లు ముఖ్య హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధికారి మిరాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు జడల సురేందర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్‌కుమార్, మత పెద్దలు మన్ను భాయ్, అజీముద్దీన్, ఖలీల్, సఫ్దర్, కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, లైశెట్టి బిక్షపతి, పొడ పద్మ రవి, పెంచాల రమాదేవి, శ్రీధర్, ఎఎంసి డైరెక్టర్ కుంభం సంతోష్, కో ఆప్షన్ ఫహీం, జావిద్, బిఆర్ఎస్ నాయకులున్నారు.



# భారతీయ సనాతన ధర్మం ప్రపంచానికి అందించిన కానుక యోగ

- మానసిక, శారీరక ఆరోగ్యానికి వరప్రదాయని యోగ
- ప్రతినిత్యం యోగా చేద్దాం, ఆరోగ్యంగా ఉందాం, ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం

-ప్రముఖ యోగా శిక్షకులు ఆనంద్ కుమార్ శర్మ



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** భారత్ సహా ప్రపంచ దేశాల్లో జరుపుకునే ఏకైక పండుగ జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవమేనని, నిత్య యోగా సాధనతో పరిపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చని, యోగాతో శరీరానికి, మనస్సుకు మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ఒత్తిడిని అధిగమించడానికి, శారీరక ఆరోగ్యం కోసం ప్రపంచం మొత్తం యోగాను తమ జీవన విధానంలో భాగంగా చేసుకుంటోందని ప్రముఖ యోగా శిక్షఖులు ఆనంద్‌కుమార్ శర్మ తెలిపారు. మహా జన్ సంపర్క్ అభిఆయన్ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ప్రొగ్రాం కోఆర్డినేటర్ బీజేపీ ఉపాధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యోగా దినోత్సవ వేడులకు ఘనంగా చేపట్టారు. బుధవారం కరీంనగర్‌లోని స్థానిక జ్యోతి నగర్‌లో వివేకానంద యూత్ క్లబ్ సహకారంతో, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం యోగా దినోత్సవం వేడుకను నిర్వహించారు. ఈ యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ యోగా శిక్షఖులు ఆనంద్ కుమార్ శర్మ ముందుగా పలు యెఓగా సాధన ప్రకియలను ప్రదర్శించి, సాధన చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా వంటి విపత్కర పరిస్థితులు వచ్చిన నేపథ్యంలో యుగాల చరిత్ర కలిగిన యోగా సాధన ఆధునిక మానవునికి ఎంతగానో ఉపకరిస్తుందని, ఆరోగ్యకరమైన జీవనవిధానికి యోగా సంజీవనిలా పనిచేస్తుందన్నారు. యోగా సాధనతో మెదడు, దేహం ప్రవర్తన చైతన్య వంతమవుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం యోగాకు తగిన గుర్తింపును తీసుకువచ్చిందని, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తుండడం దేశానికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమళ్ళ ఆంజనేయులు, గుగ్గిళ్ళపు రమేష్, పుల్లెల పవన్‌కుమార్, రాజేంద్ర ప్రసాద్, బాస సత్యనారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్ళెం వాసుదేవ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, కటకం లోకేష్, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, జిల్లా అధికారి ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర జానపట్ల స్వామి ఎడమ సత్యనారాయణరెడ్డి, బీజేపీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, ఎన్నెం ప్రకాష్, వరాల జ్యోతి, మామిడి చైతన్య, మంతెన కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్




**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ బుధవారం దర్శించుకున్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మసీదుల్లో, చర్చిలలో సైతం ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, ట్రైనింగ్ కలెక్టర్ లేనిన్ వాత్సల్ టోప్పోల్ కలిసి పట్టణంలోని మార్కెట్ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం సందర్శించగా, వేద పండితులు, ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్‌కు ఎదురేగి, వేద మంత్రోచ్చారణలతో ఆలయంలోకి స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఏ.చంద్రశేఖర్, వేద పండితులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజేఆర్ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడే జాబ్ మేళా

- ఏజేఆర్ నేతాజీ ఫౌండేషన్ చైర్మన్ అంబటి జోజిరెడ్డి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** గురువారం 22న రెవెన్యూ గార్డెన్‌లో కలెక్టరేట్ ఎదురుగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతున్నది. ఏజేఆర్ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు జాబా లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ఏజేఆర్ నేతాజీ ఫౌండేషన్‌కు ఆలోచన వచ్చి యువతకు ఏదైనా చేయాలి అనే ఉద్దేశంతో ఏజేఆర్ నేతాజీ ఫౌండేషన్ ఈ నిర్ణయం తీసుకొని దాదాపుగా 35 కంపెనీలను సంప్రదించగా 31 కంపెనీలు ఇప్పటివరకు కన్ఫర్మేషన్ ఇవ్వడం జరిగింది అని, ఫౌండేషన్ చైర్మన్ అంబటి జోజిరెడ్డి తెలియజేశారు. జూన్ 22న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ జాబు మేళా నిర్వహించడం జరుగుతున్నది. దీంట్లో యువతీ, యువకులు అందరూ కూడా పాల్గొనగలరు, ఇంటర్వ్యూలో జాబ్‌కు సెలెక్ట్ అయితే, ఉద్యోగ నియామక పత్రాలు అప్పుడే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మీ చదువులకు సంబంధించిన అన్ని జిరాక్స్ పత్రాలు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో, రూ.1 కూడా అవసరం పాల్గొని ఉద్యోగాలు సంపాదించుకోవాలని, తప్పనిసరి హాజరుకావాలని కోరారు.



# భగవతి పాఠశాలలో యోగా, మ్యూజిక్ డే వేడుకలు




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక భగవతి పాఠశాలలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా, మ్యూజిక్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆద్యంతం పాఠశాల వ్యాఆమ ఉపాధ్యాయులు మహేష్ ఆధ్వర్యంలో పాఠశాల చైర్మన్ బి.రమణారావు, పాఠవాల కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి ప్రోత్సాహంతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా యోగాసలను, యోగా నృత్యగానాలను ప్రదర్శించారు. యోగా యొక్క ప్రత్యేకతను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్, విద్యార్థులు చక్కగా వివరించారు. ధాన్యం ప్రాణాయామం వాటి విశిష్టతను వివరించారు. పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ.. యోగా పతంజలి మహర్షి మనకు ప్రసాదించిన గొప్ప జ్ఞాన బిక్ష అని, దాని వల్ల మానవ ప్రపంచం ఆరోగ్యాంగా వర్థిల్లుతుందని, విద్యార్థులు ప్రతి ఒక్కరు యోగాసనాలను ప్రతిరోజు అభ్యసించాలని తెలియజేశారు. ఇది ఒక్క రోజు కార్యక్రమం కాదని ప్రతిరోజు ఉపాధ్యాయులు, విద్యార్థులు అనుసరించాలని, యోగాలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా పాఠశాలలో మ్యూజిక్ డే వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ సంగీతం, గాత్రంతో విద్యార్థులను అలరింపజేశారు. సంగీతం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

# పారమిత విద్యాసంస్థలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక నగరంలోని పద్మనగర్, మంకమ్మతోట పారమిత పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేసారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన యోగాసనాలు అందరినీ ఆశ్చర్య పరిచాయి. పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ.. 60 సంవత్సరాల వయసులో కూడా తను ఆరోగ్యంగా ఉండడానికి కారణం యోగా సాధననే అని, తనువును మనసును ఏకం చేసేదే యోగా అని, ప్రతీ ఒక్కరు రోజూ యోగా సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్‌రావు, వినోద్‌రావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ, పికె రామయ్య క్యాంప్‌లో డివిజన్ అధ్యక్షులు పోలుదాసరి కల్యాణ్, నాయకులు మడిపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ హాజరై ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత వ్వం కులాలు, మతాల మధ్యన చిచ్చులు పెడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తూ, మోడీ తన మిత్రులైన అంబానీ, అదానీలకు దేశ సంపదను దోచి పెడుతున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో భారాసా ప్రభుత్వం దశాబ్ధి ఉత్సవాల పేరిట ప్రజల సొమ్మును పార్టీ ప్రచార కార్యక్రమాలకు వాడుకుంటున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇక్కడి పికె రామయ్య కాలనీలో నిరుపేదలకు దాదాపు 85 ఎకరాల భూమి పంపిణీ చేయడం జరిగిందని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, ఇక్కడ దాదాపుగా రెండు నెలలకు పైగా ఇండ్లు లేని నిరుపేదలు ఖాళీ స్థలాల్లో గుడారాలు ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తుంటే, ఇక్కడి ఎమ్మెల్యే కనీసం ఒక్కసారైనా వారి న్యాయమైన పోరాటానికి మద్దతు తెలుపకపోగా, వారి అనుచరులతో ఖాళీ కబ్జా చేయిస్తున్నాడని, భూ మాఫియాను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావాలని, అప్పుడు పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గాదం విజయ, ఆసిఫ్ పాషా, మురళీ, ప్రకాష్, ముచ్చకుర్తి రమేష్, ఉప్పుళ్ల సురేష్, మణి, నస్రీన్ బేగం, రషీద్, పంజా శ్రీనివాస్, నజీమ్, దూళికట్ట సతీష్, సిరిశెట్టి సతీష్, విజయ్, కనుకుంట్ల అశోక్, సింగం కిరణ్, గజెల్లి నాగరాజు తదితరులున్నారు.



# ఆర్విన్ ట్రీ పాఠశాలలో యోగా దినోత్సవం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆర్విన్ ట్రీ పాఠశాలలో చిన్నారి విద్యార్థుల ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించి, పాటించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ బి.రమణరావు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. విద్యార్థులు యోగా విశిష్టతను వివరించే విధంగా చేసిన నృత్యాలు, యోగా వల్ల కలిగే లాభాలను వివరించిన తీరు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం బి.రమణరావు మాట్లాడుతూ.. యోగా అనేది నత్యకృత్యం కావాలని, ప్రతి ఒక్కరు కూడా యోగాసనాలు నేర్చుకొని ఇనుమడింపజేసే యోగా వల్ల నేటి సమాజంలో ఆరోగ్యసమస్యల నుండి మనల్ని మనం కాపాడుకోగలుతామని తెలిపారు. అందుకే ప్రతో ఒక్కరు యోగాని ప్రతినిత్యం ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, కోఆర్డినేటర్ సరోజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణలో దేవాలయాలకు పూర్వ వైభవం

**- ఆధ్యాత్మిక దినోత్సవం వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి**

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలం తెలంగాణ రాష్ట్ర ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక దినోత్సవానికి ముఖ్య అతిధిగా వచ్చిన ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గానికి 23 ఆలయాలకు ధూప, దీప నైవేద్యం ద్వారా మంజూరు అయిన ప్రోసీడింగ్ పత్రాలను సంబంధిత పూజారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఉద్యమాలు చేశామని, తెలంగాణ రాష్ట్రం వచ్చాకనే మతాలకు అతీతంగా ఆలయాల అభివృద్ధి జరిగిందని సిఎం కేసీఆర్ యాదాద్రి ఆలయాన్ని నిర్మించి చరిత్ర సృష్టించారని అన్నారు. సమైక్య పాలనలో ఆదరణ లేక ప్రభావాలని కోల్పోయిన దేవాలయాలను ప్రధాన మందిరాలు స్వరాష్ట్రంలో పునర్ వైభవం తెచ్చామని ఆధ్యాత్మికతో వెల్లివిరుస్తున్నాయని, తెలంగాణ చరిత్రకి ఆధ్యాత్మిక ఔన్నత్యానికి పూర్వవైభవం తేవడం కోసమే ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. అనేక దేవాలయాల్లో దీప, దీపం నైవేద్యం లేక ఇబ్బంది పడేవారని తెలంగాణ ప్రభుత్వం కృషి తోటి కొత్త శోభ సంచరించుకుందని అందరూ సుఖ సంతోషాలతో సౌభాగ్యాలతో ఆనందంగా ఉండేలా దేవుడు చల్లగా చూడాలని అన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్ కు ప్రజలంతా అండగా ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకా దేవి, తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఈవో బోడుక సదయ్య, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి, ఆలయ ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య, డాక్టర్ రాజన్న, డాక్టర్ కె. సతీష్, మెడగోని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకట స్వామి, కర్రె కుమారస్వామి, బత్తుల రమేష్, నాయకులు పోతుగంటి రాజు, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ముద్దమల్ల రమేష్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమార్ స్వామి, గ్రామ అధ్యక్షులు పోలోజు రమేష్, నాయకులు వంగ రాయమల్లు, నూతి శంకర్, రాచర్ల కుమార్, మార్క రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**- హరిపురం గ్రామంలో కేసీఆర్, డిఎంఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం**

ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో సర్పంచ్ గుండేటి మధు యాదవ్ సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం దీప, దూప నైవేద్యం కొరకు ఎమ్మెల్యే దాసరి ప్రత్యేక చొరవతో మంజూరు చేశారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ అధ్యాత్మిక దినోత్సవం పురస్కరించుకుని అభయాంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆభరణాల దొంగలపై పిడి యాక్ట్ అమలు

**- చర్లపల్లి జైలుకు తరలించిన పోలీసులు**

**మల్యాల, (జగిత్యాల జిల్లా) ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గత ఫిబ్రవరి 24న ఆలయంలో చొరబడి స్వామివారి వెండి ఆభరణాలను దొంగలించిన కేసులో కరీంనగర్ జైలులో ఉన్న ముగ్గురిపై పోలీసులు పిడి యాక్ట్ అమలు చేశారు. మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, ఎస్ఐ తీగల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.... రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన కొండగట్టు అంజన్న




ఆలయంలో చోరీ ఘటనలో కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన దొంగలను పోలీసులు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి వెంటనే పట్టుకున్నారు. ఈ మేరకు ఆలయంలో చోరికి పాల్పడ్డ ఆభరణాలలో రూ. 9 లక్షల విలువైన 24 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని వారిని జైలుకు పంపించారు. కాగా ఆలయంలో దొంగతనంకు పాల్పడిన వారిలో ఇప్పటికే అనేక పోలీస్ స్టేషన్‌లో అనేక కేసులు నమోదు కాగా అందులో ప్రధానంగా రామశెట్టి జాదవ్, బాలాజీ రాథోడ్, విట్టల్ రావు లపై జగిత్యాల జిల్లా ఎస్పి కలెక్టర్ ఆదేశాల మేరకు పీడి యాక్ట్ నమోదు చేశారు. ఈ మేరకు సదరు ముగ్గురు నిందితులను బుధవారం మల్యాల సిఐ కోటేశ్వర్, మల్యాల ఎస్ఐ అశోక్ లు హైదరాబాద్ లోని చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించి అక్కడి జైలు సూపరిండెంట్ కి అప్పగించారు.

## మృతుల కుటుంబాలకు సర్పంచ్ పరామర్శ

**- ఆర్థిక సహాయం అందజేత**

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో పులాల వీరాస్వామి, దాసారపు రాయమల్లు, దాసారపు పోచయ్య, రాజవీరు, లింగమ్మ, రెడ్డి రాజుల రాజయ్య, లోకిని రాజమ్మ, రాచర్ల మొగిళి, చింతల రంజీత్ లు మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ నీల కుమార్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒక్కొక్క కుటుంబానికి మూడు వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, వార్డు సభ్యులు లక్ష్మి మొండయ్య, సరిత సంపత్, బిక్షపతి, మోటం రాజు, నాయకులు క్రాంతి, శ్రీనివాస్, మధు తో పాటు పాల్గొన్నారు.



## దాడికి పాల్పడ్డ ఇద్దరిపై కేసు నమోదు

**ముత్తారం, ప్రభాతవార్త.**

దాడికి పాల్పడ్డ ముత్తారం మండల కేంద్రానికి చెందిన అమ్ము కుమార్, కుక్కాడపు అశోక్ కుమార్‌లపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యిందని ముత్తారం ఎస్ఐ బేతి రాములు తెలిపారు. మంగళవారం రాత్రి ముత్తారం మండలంలోని ఓడేడు ఇసుక క్వారీ వద్దకు వెళ్లి నిర్వహకులను డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే వారు నిరాకరించడంతో కుమార్, అశోక్ కుమార్ కట్టెలతో ఇసుక క్వారీ నిర్వహకులపై దాడికి పాల్పడ్డారు. దీంతో గాయాల పాలైన ఇసుక క్వారీ నిర్వహకులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నామని ముత్తారం ఎస్ఐ బేతి రాములు తెలిపారు. ఈ మేరకు బుధవారం వారిద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పాల్గొని యోగాసనాలు వేశారు. అలాగే యోగా ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతిఒక్కరూ నిత్య జీవితంలో యోగా సాధన అలవాటు చేసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. అదేవిధంగా అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పలు కార్యాలయాల్లో యోగా వేడుకలు ఘనంగా జరిగాయి.

## జడ్పీటీసీని పరామర్శించిన మంత్రి కేటిఆర్



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న జడ్పిటిసి పూర్మాని మంజులను కరీంనగర్‌లోని తన నివాసానికి మంత్రి కేటిఆర్ వెళ్లి పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి కేటిఆర్‌తో పాటు మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, మానకొండూరు ఎమ్మెల్యే బాలకిషన్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## ఆచార్య జయశంకర్ కు కొవ్వొత్తులతో నివాళి



**ఓదెల, ప్రభాత వార్త:**


ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ సిద్దాంత కర్త, ఉద్యమస్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ..... స్వరాష్ట్ర సాధన కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకు అందరిని ఏకం చేసి తెలంగాణ వాదానికి జీవం పోసిన మూడు తరాల తెలంగాణ ఉద్యమవారధీ, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్తుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని అన్నారు. ఉద్యమ రథ సారథికి స్థానిక ప్రజలతో కలిసి జయశంకర్ సర్ కు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య, జిగురు రాజేందర్, శంకరయ్య, చంద్రయ్య, మోహన్ రెడ్డి, మల్లయ్య, రామచందర్, రవి, శ్రీనివాస్ రెడ్డి, జానీ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 18దేవాలయాలకు ధూపదీప నైవేద్యం పథకం మంజూరు

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు విజ్ఞప్తిమేరకు అమలు**

మంథని - ప్రభాతవార్త


మంథని నియోజకవర్గంలో అనేక దేవాలయాలు పురాతన ప్రసిద్ధి చెందినవి ఉన్నాయని వీటిని ప్రభుత్వం దూపదీప నైవేద్యం పథకం కింద చేరా ్చలని మంథని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కోరగా 18 దేవాలయాలను ఈ పథకం కింద చేరుస్తూ ప్రభుత్వం ఉత ్తర్వులు జారీ చేసింది. వీటిలో మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా పరిధిలోని కమాన్‌పూర్ మండలంలోని పేరపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి సహిత శివ పంచాయన నవగ్రహ సుబ్రమణ్యస్వామి దేవాలయం, శాలపల్లి గ్రామంలోని శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయం, మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీ సీతారామ ఆంజనేయస్వామి దేవాలయం, మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయం, ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయం, రామగిరి మండలం బుధవారం పేట గ్రామానికి చెందిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, సుందిళ్ల గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయం, బేగంపేట గ్రామానికి చెందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాలు ఉండగా భూపాలపల్లి జిల్లా పరిధిలోని మహాదేవపూర్ మండలంలోని బ్రాహ్మణవాడలో శ్రీ భక్తాంజ నేయస్వామి దేవాలయం, సూరారం గ్రామానికి చెందిన శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయం, బెగులూర్ గ్రామానికి చెందిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, కాశీవిష్ణువందన పంచత దేవాలయం, అంబట్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం, అన్నారం గ్రామానికి చెందిన శ్రీరామాంజనేయస్వామి దేవాలయం, మహాముత్తారం మండలం కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయం, కాటారం మండలం పోతులవాయి గ్రామానికిచెందిన శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయం, మల్హర్‌రావు మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాలు దూపదీప నైవేద్యం పథకం కిందకు చేరాయి, కాగా తాను కోరిన వెంటనే దేవాదాయశాఖ మంత్రి 18 దేవాలయాలను దూపదీపనైవేద్యం పథకం కింద చేర్చినందుకు ఆయన కు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కృతజ్ఞ ్తలు తెలిపారు. అదేవిదంగా ఇంకా పలు దేవాలయాలను గుర్తించి వాటిని కూడ ఈ పథకం కింద చేర్చాలని ఆయన కోరారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యోగాసనాలు వేయడంతో సంపూర్ణ ఆరోగ్యం

సిద్ధిస్తుందని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఉద్యోగులతో కలిసి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో యోగాను నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం ఎ.మనోహర్ మాట్లాడుతూ యోగాతోపాటు ఆహారపు అలవాట్లు కూడా సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడుతాయని, యోగా శరీరాన్ని, మనస్సును ఏకీకృతం చేస్తోందని, విచక్షణా జ్ఞానాన్ని ఆలోచన శక్తిని, జ్ఞాపకశక్తిని పెంచుతుందని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, అధికారుల సంఘం ప్రాజెక్ట్ అధికారి మదుసూదన్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, పర్యావరణ అధికారి సురేష్ బాబు, పర్సనల్ మెనేజర్ ఎస్.అనిల్ కుమార్, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి బాయి, డిప్యూటీ పర్సనల్ మెనేజర్ వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ చిప్ప సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా ఆర్జీ 2 ఏరియా ఎన్‌సిఓఎ క్లబ్‌లో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు వేశారు. కార్యక్రమంలో జిఎం రెస్క్యూ సతీమణి పద్మ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు కల్పన, సుజన, శ్రీహన, లత, కవిత తదితరులున్నారు.

# యోగాతో మానసిక ఒత్తిళ్లు దూరం

**- డాక్టర్ లెక్కల నగేష్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



యోగాతో మానసిక ఒత్తిళ్లు దూరమై ప్రశాంతత లభిస్తుందని వెలుగు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు లెక్కల నగేష్ అన్నారు. జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోస్టాఫీస్ కార్యాలయం ఆవరణలో యోగా శిక్షనను నగేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఈ సంవత్సరం యోగాను వసుదైక కుటుంబం అనే థీమ్‌తో నిర్వహించుకుంటున్నారని, ప్రజలు విద్యా పరంగా, వృత్తి పరంగా, కుటుంబ పరమైన, మానసిక ఒత్తిళ్లతో ఇబ్బంది పడుతున్నారని, ఆధునిక జీవన శైలి వ్యాధులకు మూలమని, వాటికి శాశ్వత పరిష్కారం యోగాతోనే సాధ్యమని, ప్రతీ ఒక్కరూ యోగాను జీవన శైలిలో భాగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పోస్టల్ అధికారులు సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఎ.మోహన్, రాజమౌళి, సిబ్బంది గణేష్, రవి, సుకుమారి, మూర్తి, సుల్తాన్, ననయ్య, సమ్మయ్య, భారతీయ తైలిక్ సాహు రాథోర్ మహాసభ సభ్యులు, తదితరులున్నారు.

# నేడు గ్రామపంచాయతీల్లో అమరుల సంస్మరణ వేడుకలు

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ దశాబ్ది వేడుకల్లో చివరిరోజైన గురువారం తెలంగాణ రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకునే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని మంథని మండల అభివృద్ధి అధికారి రమేశ్ తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 22న మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీల వద్ద ఉదయం 11 గ్రామస్థులందరు సమావేశం అయి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించాలని ఆయన కోరారు. అదేవిధంగా గ్రామపంచాయితీలో అమరవీరుల సంస్కరణ తీర్మాణాలు చేయాలన్నారు. అదేవిధంగా అన్ని గ్రామపంచాయతీల్లో, మున్సిపాలిటిలో అమరవీరులకు శ్రదా ్ధంజలి ఘటించి రెండు నిముషాలు మౌనం పాటించాలని ఆయన కోరారు. వీటితో పాటు అన్ని విద్యా సంస్థల్లో, ప్రార్థనా మందిరాల్లో అమరుల స్మృతితో రెండు నిముషాలు మౌనం పాటించాలన్నారు. ఇదే రోజు సాయంత్రం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా అమరవీరుల స్మారకం ప్రారంభించ బడుతుందని ఆయన తెలిపారు.

# శాంతికేతన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని యైటింక్లయిన్‌కాలనీలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులకు యోగా ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు యోగా ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి యోగా శిక్షకులు, పాఠశాల కరస్పాండెంట్ పి.పాపిరెడ్డి, ప్రిన్సిపాల్ వై.నాగశ్రీలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వార్త పెద్దపల్లి

# పూసాల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా భాస్కర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు భక్త మార్కండేయ దేవాలయం ఆవరణలో బుధవారం జరిగాయి. అధ్యక్షునిగా వలస భాస్కర్‌ను సంఘం కులస్తులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పూసాల ప్రభాకర్, పెగడ కనకయ్య, నల్ల రామస్వామి, వలస రాజమౌళి, పెగడ అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా పెగడ కిషన్, సహాయ కార్యదర్శిగా గుండేటి జగాళ్, ఎలగం అంజయ్య, కోశాధికారి నల్ల రాజమౌళి, ప్రచార కార్యదర్శిగా నల్ల రాజేశం, కార్యవర్గ సభ్యులుగా వెంగళ శంకరయ్య, మేర్గు అంజయ్య, నల్ల ప్రసాద్, వలస తిరుపతిలను ఏకగ్రీవంగా పద్మశాలి జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు ఆయిల రమేష్, సాయిరి మహేందర్, మండల అధ్యక్షుడు గుండ మురళీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

# ప్రొవిజనల్ లిస్ట్‌పై అభ్యంతరాలుంటే జూన్ 23లోగా తెలపాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఉద్యోగ నియామక ప్రొవిజనల్ లిస్ట్‌పై అభ్యంతరాలుంటే జూన్ 23లోగా తెలపాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయో వృద్ధుల శాఖ పెద్దపల్లి జిల్లా పరిధిలో గల మహిళా సాధికార డిస్ట్రిక్ట్ హబ్‌లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగ నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, పరిశీలించి ప్రొవిజనల్ లిస్ట్ తుది జాబితాను పెద్దపల్లి సైట్‌లో, అలాగే సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయం నోటీస్ బోర్డులో ప్రదర్శించడం జరిగిందని, ఆ జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే జూన్ 23లోగా సమీకీత జిల్లా కలెక్టరేట్‌లో రూం నెంబర్ 114లో గల జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# యోగాతో మానసిక శారీరక సమస్యలు తొలగిపోతాయి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



యోగా చేయటంతో వారిలోని మానసిక, శారీరక సమస్యలు తొలగిపోయి ప్రశాంతంగా జీవనం సాగించ వచ్చునని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందు పట్ల సునీల్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయన స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో యోగాబాస్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరు వారి దైనందిన జీవితంలో బాగంగా చేసుకోవాలన్నారు. ప్రతిరోజు యోగా చేయటంతో మానసిక సమస్యలు తొలగిపోతాయని ఆయన అన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు యోగా చేయాలన్నారు. సనాతన ధర్మంలో యోగా అద్భుత సృష్టి అని భారతదేశ ప్రధాని ప్రపంచ దేశాలకు యోగా ప్రాముఖ్యతను తెలియపర్చారని ఆయన అన్నారు. మనదేశంలో పుట్టిన యోగా ప్రపంచం అంతా వ్యాపించటం మనదేశానికి గర్వకారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, ప్రధానకార్యదర్శి సబ్బని సంతోష్, నాయకులు భోగోజు శ్రీనివాస్, ఎడ్ల సదాశివ్, చిదురాల మధూకర్‌రెడ్డి, దాసరి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**రుద్రంగి, ప్రభాతవార్త :**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రుద్రంగి మండల కేంద్రంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో యోగా వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించి ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు మాట్లాడుతూ దేశానికి సంబంధించిన యోగా అనేది ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి దానికంటూ ప్రత్యేకమైన రోజుగా గుర్తింపు తెచ్చుకుందని, ఇది మన దేశానికే గర్వకారణం అన్నారు. ప్రతి మనిషి అత్యంత ముఖ్యమైనది ఆరోగ్యమేనని అందుకే పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారని గుర్తు చేశారు. ప్రస్తుత కాలుష్య వాతావరణంలో ప్రతి నిత్యం యోగా చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో



కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం

- ఎంపీపీ పడగల మానస
- తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మదీనా మసీదులో బిఆర్ఎస్ నేతల ప్రార్థనలు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తంగళపల్లి మండల కేంద్రంలోని మదీనా మసీదులో తెలంగాణ రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ఎంపీపీ పడగల మానస రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్, కేటిఆర్‌లు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, జాగృతి మండల అధ్యక్షులు బండి జగన్, మైనార్టీ నాయకులు ఎండీ హమీద్, నేరెళ్ల అనిల్‌గౌడ్, లింగం, మైనారిటీ నాయకులు హైదర్ బాబా, మౌలానా అక్రమ్ రజా, ఎండీ జాని, ఎండీ ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

## శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని నిజం చేయడానికి ప్రతిఒక్కరూ యోగాను దినచర్యగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే యోగా ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రావు, రూప, అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో ఘనంగా పోచమ్మ బోనాలు



**రుద్రంగి, ప్రభాతవార్త :**
రుద్రంగి మండల కేంద్రంలోని తూర్పువాడలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్లు, మేళతాళాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పశుసంపదతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ పోచమ్మకు నైవేద్యం, ఒడిబియ్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## మల్యాల ప్రభుత్వ పాఠశాలలో యోగా వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం మల్యాల జిలా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని



బుధవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాఉరాలు శోభారాణి నేతృత్వంలో యోగా గురువు లింగంపెల్లి మధు సూచనలతో సాధన చేశారు. అనంతరం ప్రధానోపాధ్యయురాలు మాట్లాడుతూ యోగా మానసిక ఒత్తిళ్లను దూరం చేస్తుందని, మన సనాతన వారసత్వ సంపద అయిన భారతీయ యోగాను ప్రపంచ దేశాలు ఆచరిస్తున్న వేళ ప్రతిఒక్క భారతీయునికి గర్వకారణమన్నారు. మానసిక ఒత్తిడిని జయించడానికి చదువులో ఏకాగ్రతను పెంచడానికి యోగా ఎంతగానో దోహదప డుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు మధుసూదన్, శ్రీనివాస్, మధు, రాజు, సాయికృష్ణ, ముఖేష్, సతీష్, లక్ష్మణ్, బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
యోగ శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆరోగ్యం లభిస్తుందని స్వాభిమాన్ ట్రస్ట్ మండల కన్వీనర్ గోపి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల మైదానంలో బుధవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించి విద్యార్థులు, వాకర్లతో యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా లభిస్తుందని, మానసిక రుగ్మతలు తొలగిపోతాయని, మనసులో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు అరగంట యోగాసనాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేశవపట్నం ఎంపిటిసి ఏనుగుల అనిల్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు గుర్రం శ్రీకాంత్, ఒంగోలు సంపత్, గుడిసెల సదానందం, మొలంగూర్ సదానందం, చంద్రమౌళి, సముద్రాల సంపద, అభిలాష్, సయ్యద్, ఇలియాజ్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం




**వేములవాడ, ప్రభాతవార్త :**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వేములవాడ ఎల్ఐసి శాటిలైట్ ఆఫీసులో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సిరిసిల్లకు చెందిన శ్వాస హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ పి.నరేందర్, డెవలప్మెంట్ ఆఫీసర్ కట్ట సురేందర్, ఏజెంట్లు ఎ.సంతోష్ కుమార్, లచ్చిరెడ్డి, బి.కమల్, ఎ.రవీందర్, రమేష్, సత్యనారాయణ, నరేష్, భ్యాగలక్ష్మి, డాక్టర్ పిఎస్ రాహుల్ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో జనసేన నాయకుల ప్రత్యేక పూజలు

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ రాజన్న ఆలయంలో జనసేన పార్టీ నేతలు బుధవారం ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోసం వారాహి అమ్మవారి నవరాత్రులు జరుగుతున్న సందర్భంలో ఉపవాస దీక్షలు చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంక్షేమం కోసంఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు ఆలయంలో అన్నపూజ, పాలాభిషేకం, కోడెమొక్కులు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టి ఉదయ్ కుమార్‌రెడ్డి, పడాల ప్రసాద్‌గౌడ్, ఏముర్ల రంజిత్, మోతె రవికాంత్, అడ్డగుంట చందు, రేగుల హరీష్, జక్కు సాయి కిరణ్, గంగం అజయ్ కుమార్; శ్రావణపెల్లి కిరణ్ కుమార్, తునికి మధు, ముద్దమల్ల రాజు, పొన్నం పవన్, గాజుల శ్రావణ్ కుమార్, పేట భాస్కర్ పాల్గొన్నారు.

# అన్ని మతాలను గౌరవిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



పెద్దపల్లి, ప్రభాతవార్త.
సిఎం కెసిఆర్ అన్ని మతాలను గౌరవిస్తూ, వారి నమ్మకాలను గౌరవిస్తూ, వారికి సంబంధించిన పండుగలకు, ముఖ్యంగా బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ వంటి పండుగలను ప్రభుత్వమే ఘనంగా నిర్వహిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలను పెద్దపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల హనుమాన్ దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ఎమ్మెల్యే దర్శించుకున్న అనంతరం మాట్లాడారు. తెలంగాణలో అందరినీ ఒకే దృష్టితో ముఖ్యమంత్రి కెసిఆర్ చూస్తున్నారని, అన్ని మతాల పూజారులకు గౌరవ వేతనం ఇస్తూ, అంతేగాకుండా తెలంగాణలోని ఆలయాలను గొప్పగా పునర్నిర్మాణం చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరూ చల్లంగా ఉండాలని, మంచి పంటలు పండాలని, అందరూ సుఖ సంతోషా లతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో విలసిల్లాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నస్మీన్ సుల్తానా మోబీన్, పిఎసిఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, కౌన్సిలర్లు ఉప్పు స్వరూప రాజు, లైశెట్టి బిక్షపతి, పూదరి చంద్రశేఖర్, పెంచాల రమా శ్రీధర్, పైడ పద్మ రవి కుమార్, కో ఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆకుల స్వామి వివేక్ పటేల్ జన్మదిన వేడుకలు



పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సితార రెస్టారెంట్ హోటల్‌లో మున్నూరు కాపు రాష్ట్ర యూత్ కన్వీనర్, బిసి సంఘం జాతీయ నాయకులు, జెఎన్‌టియు జెఎసి స్టేట్ కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, జడ్పిటిసిలు బండారి రామ్మూర్తి, బొద్దుల లక్ష్మణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు మల్ల రామస్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివేక్ కేక్ కట్ చేసిన అనంతరం పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వివేక్ ఆయురారోగ్యాలతో ఉండి, పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే రాజకీయాల్లో ఎదిగి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, జాగృతి జిల్లా అధ్యక్షుడు పెంట రాజేష్, మున్నూరు కాపు సంఘం జిల్లా కార్యదర్శి తూముల శ్రీనివాస్, బిఆర్ ఎస్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, సామాజిక కార్యకర్త కోమటిపల్లి రాజేందర్ నేత, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండి సతీష్, కౌన్సిలర్లు, మిత్రులున్నారు.

## బీజేపీ నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**-బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్**



మానకొండూర్, ప్రభాతవార్త :
బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం పట్ల బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ తీవ్రంగా బుధవారం ఖండించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ సదాశివపల్లి కరీంనగర్ మానేరుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా ప్రభుత్వానికి భయం పుట్టి బీజేపీ నాయకులను ప్రభుత్వం పోలీసులచే అక్రమంగా అరుస్టు చేస్తూ పైశాచిక ఆనందరం పొందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు బీజేపీ నాయకులు కొత్త కాదని అన్నారు. అరెస్టు అయిన వారిలో జిల్లా దళితమోర్చా కార్యవర్గ సభ్యుడు సిరిసిల్ల చంద్రయ్య, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సొన్నాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి ఆరెల్లి తిరుతపతి, ఓబిసిమోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, బీజేపీ నాయకులు ఉన్నారు.

## మానకొండూర్‌లో ఘనంగా యోగా దినోత్సవం

మానకొండూర్, ప్రభాతవార్త :
మానకొండూర్, అన్నారం, రంగంపల్లి, కొండపల్కల, ముంజంపల్లి గ్రామాలలో బుధవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురూజీ విశ్వనాథ గురూజీ మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ యోగాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ప్రతి ఒక్కరు యోగాను అలవర్చుకొని, ఆరోగ్యంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవారెడ్డి, బీజేపీ మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జి గడ్డం నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి సొన్నాకుల శ్రీనివాస్, నాయకులు మార్కొండ రమేష్‌పటేల్, బాషాబోయిన ప్రదీప్‌యాదవ్, నందగిరి బలరాం, అడప రవి, మొగిలి శ్రీనివాస్, నూనే శ్రావణ్, పిట్టల నరేష్, చొప్పరి అశోక్, రంగారావేని అరవింద్, బత్తిని శ్రీనివాస్, వృషకొయిల సంతోష్, తీగల సంపత్, రంగు శ్రీనివాస్, అంబటి తిరుపతిరాజు, రావుల శంకరాచారి, శీలం కుమార్‌యాదవ్, శాతరాజు శ్రీనివాస్, బొద్దు సాయిలు, మట్టపల్లి శంకర్, విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా సతీష్ బాధ్యతలు స్వీకరణ



పెగడపల్లి, ప్రభాతవార్త :
పెగడపల్లి మండల ఎస్ఐగా సతీష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పెగడపల్లిలో ఎస్ఐగా పని చేసిన కుమారస్వామి బదిలీపై మల్యాలకు వెళ్లగా, కోరుట్ల ఎస్ఐగా పని చేసిన సతీష్ బదిలీపై పెగడపల్లి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై మండల ప్రజలు సహకరించాలన్నారు. తప్పు ఎవరు చేసిన చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

## డిఎంఆర్ క్రికెట్ కప్ పోటీలను ప్రారంభించిన ఎస్ఐ రామకృష్ణ



ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో డిఎంఆర్ క్రికెట్ కప్ 2023లో ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల క్రికెట్ టీంలు పాల్గొంటారని ఈ క్రికెట్ పోటీలను బుధవారం పొత్కపల్లి ఎస్ఐ రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... క్రీడలు శరీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడల వలన స్నేహభావం పెంపొందిస్తుందని ఆటగాళ్ళు క్రీడా స్ఫూర్తితో మెలగాలని వారన్నారు. మ్యాచ్ ను ప్రారంభించిన ఎస్ఐ ఒక్క ఓవర్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మొదటి మ్యాచ్ జీలకుంట వర్సెస్ మంగపేట మ్యాచ్ లు ఆడగా ఇందులో మంగపేట మ్యాచ్ గెలుపొందింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి, గ్రామ సర్పంచ్ సామ మనమ్మ శంకర్, ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు బండారి ఐలయ్య, నాయకులు మద్దెల శ్రీనివాస్, సాతూరి రాజేశం, క్రీడాకారులు బైరి సంతోష్, వర్మ, వినయ్, ముంజల రంజీత్, తులసి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం దిశలో తోడ్పడుతాం

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి**



పెద్దపల్లి, ప్రభాతవార్త.
టిఎస్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమస్యకు పరిష్కారం దిశలో తోడ్పడుతామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సివిల్ ఆసుపత్రి ఆవరణలో టిఎస్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ వారు గత 7 నెలలుగా జీతాలు అందక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో చేస్తున్న సమ్మె శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యకు పరిష్కారం దిశగా తమ తోడ్పాటు ఉంటుందని వారికి హామీ ఇచ్చారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన విప్ పాడి కౌశిక్ రెడ్డి



వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన కామిడి వజ్రమ్మ అదే విధంగా మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పోతరవేన సమ్మయ్యలు ఇటీవల మృతిచెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వీణవంక, జమ్మికుంట ఎంపిపిలు రేణుక తిరుపతి రెడ్డి, సరిగొమ్ముల పావని వెంకట్ తదితరులు ఉన్నారు.

# ఆలయాలకు నిధులు కేటాయిస్తూ వాటి అభివృద్ధి కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాలకు నిధులు మంజూరు చేస్తూ వాటి అభివృద్ధికి కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షుడు నూనెటి సంపతియాదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డిలు అన్నారు. మండలంలోని మండలంలోని గంగారం,మంగపేట,తారుపల్లి,కాల్వశ్రీరాంపూర్ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం గంగారం గ్రామంలో శ్రీ గరుడ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు హోమాలు మహిళల సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ పూజలో ఎంపీపీ నూనెటి సంపత్,జడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచ్ కోనుకటి మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఆలయాలకు నిధులు కేటాయిస్తూ ఆలయాల్లో పనిచేసే అర్చకులకు గౌరవ వేతనం ఇస్తున్నారన్నారు. ధూప దీప నైవేద్యాలు నోచుకుని ఆలయాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అర్చకులను నియమిస్తున్నారు అన్నారు. గరుడ ఆంజనేయస్వామి ఆశీస్సులతో రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ గెలవాలని వేడుకున్నట్లు వారు తెలిపారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి,ఉపసర్పంచ్ మేడి తిరుపతి,ఎంపీటీసీ కదురు మానస సతీష్,ఆలయ చైర్మన్ ఈర్ల ఓదెలు,కాల్వ వేమారెడ్డి,పురోహితులు వాసాలమరి సత్యనారాయణశర్మ,అంబ్రిష్‌శర్మ,వార్డు సభ్యులు,గ్రామస్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఈ నెల 22న అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మూడు నియోజక వర్గాల కేంద్రాల్లో ఉన్న అమరుల స్తూపం వద్ద ఉంయ 9గంటలకు అమరవీరులకు నివాళి అర్పించారు. ఆ నియోజక వర్గానికి చెందిన అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రామ పంచాయతీలు, మూడు మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, మండల పరిషత్‌లు, జిల్లా ప్రజా పరిషత్‌లలో ఉదయం 11గంటలకు సమావేశం నిర్వహించి, అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తామని, మౌనం పాటించి అమరుల సంస్మరణ తీర్మాణం చేస్తామని తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని విద్యాలయాల్లో ప్రార్థనా సమయంలో అమరుల స్మృతిలో రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను గుర్తించి, ప్రస్తుతించడం జరుగుతుందని కలఎక్టర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో వారి భాగస్వామ్యాన్ని, త్యాగాలను గుర్తిస్తూ స్మరించుకోవాలని కలెక్టర్ కోరారు.



# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

## - వైస్ ప్రిన్సిపాల్ కలంధర్, ఎన్‌సిసి కెప్టెన్ సంజీవ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రతీ మనిషి దైనందిన జీవితంలో వ్యాయామం తప్పనిసరి అవసరమని, ప్రతీ ఒక్కరూ యోగాలో శిక్షణ తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ కలంధర్ బాషా, పెద్దపల్లి ఎన్‌సిసి కెప్టెన్ సంజీవ్ అన్నారు. 9ఎ తెలంగాణ ఎన్‌సిసి బెటాలియన్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిధిలోని ఎన్‌సిసి ట్రూప్స్ భాగస్వామ్యం అయ్యాయి. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ కలంధర్ బాషా, పెద్దపల్లి ఎన్‌సిసి కెప్టెన్ సంజీవ్ నేతృత్వంలో యోగా దినోత్సవం అట్టహాసంగా జరిగింది. ఫిజికల్ ఎడ్యూకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ చాప్టర్ యోగా ట్రైనర్ తగరపు శ్రీ వర్షిత యోగా డే సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన వందలాది మంది విద్యార్థులకు యోగాలో శిక్షణ ఇచ్చారు. యోగా విశిష్టతపై అవగాహన



కల్పించారు. ఈ వేడుకలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎన్‌సిసి ఇన్‌ఛార్జిలు బాలసాయి, జ్యోత్స్న, సరిత, సంజయ్, ఆంజనేయులున్నారు. అనంతరం ఇటీవల అంతర్జాతీయ స్థాయి యోగా టోర్నమెంట్ మెడల్ సాధించిన యోగా ట్రైనర్ తగరపు శ్రీ వర్షితను ఎన్‌సిసి అధికారులు, వైస్ ప్రిన్సిపాల్ సన్మానించారు.

# నిరంతరం యోగతో ఆరోగ్యం తథ్యం

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆరోగ్య తెలంగాణయే లక్ష్యంగా సిఎం కెసిఆర్ అనేక కార్యక్రమాలను రూపొందిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య తిథిగా హాజరై, జ్యోతి ప్రజల్వాన చేసి మాట్లాడారు. యోగా ఎనో ్న శతాబ్దాలకు పూర్వం భారత దేశంలో గుర్తింపు పొంది, చివరకు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచూర్యం పొందిందని, అందుకే యోగాను భారత దేశానికి పుట్టినిల్లుగా భావిస్తారని ఆయన అన్నారు. యోగా చేయడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే




యోగా నిర్వహకులను సత్కరించారు. కార్యక్రమంలో ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, కార్పొరేటర్లు కొమ్ము వేణగోపాల్, పామకుంట్ల భాస్కర్, బాలరాజ్‌కుమార్, యోగా నిర్వహకులు సుధాజీ, సుజాత, రవీందర్, బిఆర్ఎస్ నాయకులు కలువల సంజీవ్, దొమ్మేటి వాసు, ఫౌండేషన్ నిర్వహకులు పాల్గొన్నారు.

# బిఎస్‌పి రామగుండం ఇన్‌ఛార్జిగా గోలివాడ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఎస్‌పి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా గోలివాడ ప్రసన్నకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొట్టె రాజు గోలివాడ ప్రసన్నకుమార్‌ను రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా



పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గోలివాడ ప్రసన్నకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవీని అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# యువజన సమితి రాష్ట్ర కార్యదర్శిగా మోరే గణేష్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** యువజన సమితి రాష్ట్ర కార్యదర్శిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జిగా మోరే గణేష్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సలీం పాషా మోరే గణేష్‌ను యువజన సమితి రాష్ట్ర కార్యదర్శిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జిగా నియమిస్తూ ఉత్తర్లుఉ జారీ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టిజెఎస్ అనుబంధ విభాగమైన యువజన సమితిని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఆయనకు సూచించారు.



# నేడు ఓడేడు మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి విగ్రహా ఆవిష్కరణ

## - కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నేడు నిర్వహించనున్నట్లు ముత్తారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఓడేడు గ్రామ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రభాకర్ రెడ్డి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

## ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప బహుమతుల్లో ఒకటి యోగా

## ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ సంపుర్క్ ప్రముఖ్ అశోక్‌రావు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆర్‌ఎస్ఎస్ విభాగ్ సంపుర్క్ ప్రముఖ్ అశోక్‌రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా దేశ ప్రజలకు యోగా శుభాకాంక్షలు తెలిపారు.భారత ప్రధాని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారని తెలిపారు.యోగా అనేది నాగరికత సాధించిన గొప్ప విజయాల్లో ఒకటని అన్నారు.మన జీవితాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు యోతా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ యోగా వేడుకల్లో జిల్లా బిజెపి అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి,రాగాల్లో సత్యనారాయణ,రైంటం జగదీష్,మహిళా మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ కళావతి,చేనేత సెల్ కన్వీనర్ కొక్కు గణేష్,చింత అనిల్,ఉమేష్,మల్లేశం,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంబురంగా విద్యాదినోత్సవం వేడుకలు...

తిమ్మాపూర్: ప్రభాతవార్త :

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తిమ్మాపూర్ మండల పరిధిలోని,నుస్తూలపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే పాఠశాలలో విద్యాదినోత్సవం వేడుకలు సంబురంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ,విద్యార్థులు,ఉపాధ్యాయులు గ్రామాలోని అన్ని వీధుల గుండా ప్లకార్డు పట్టు కొని విద్య యొక్క ఆవశ్యకతను తెలిపే నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాద్యాయులు జాతీయ జెండాను ఎగుర వేసి,పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులు,ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. నల్లగొండ, మహాత్మాజ్యోతీబాపులే పాఠశాలలో జరిగిన విద్యా దినోత్సవం వేడుకల్లో మండల అద్యక్షురాలు కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి హజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా అందిస్తున్నారని అన్నారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యాపుస్తకాలు,నోటు బుక్స్,రెండు జతల యూనిఫామ్స్ ను ప్రదానోపాద్యాయులు,సర్పంచ్‌లు,విద్యాకమీటి మెంబర్లతో కలిసి సంయుక్తంగా అందజేశారు.అనంతరం పదవ తరగతి,ఇంటర్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టార్ లక్ష్మణ్ రావు,సర్పంచ్ రావుల రమేష్,దన్నమనేని శోభ నర్సింరావు,యంపీడీఓ రవిందర్ రెడ్డి, యస్ యం సీ చైర్మన్ ఆర్.అంజలి, ఉపాద్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్

## - ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ అని ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ జాతిపిత, సిద్ధాంత కర్త, స్పూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ 12వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత, సిద్ధాంతకర్తగా, స్పూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజలందరి గుండెల్లో నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉండి తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారన్నారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్టర్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారని, 1969 తెలంగాణ ఉద్యమంలోనూ అంతకు ముందు నాన్ ముల్కి ఉద్యమంలో, ఇడ్లీ సాంబర్ గో బ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కేసీఆర్‌కు సలహాదారుడుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల్లారా చూడాలని చెప్పే జయశంకర్ సార్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కల్లారా చూడకుండానే తుదిశ్వాస విడిచారని, ట్యాంక్ బండ్‌పైన, అన్ని జిల్లాలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయశంకర్ పట్ల గౌరవాన్ని చిత్తశుద్ధిని ప్రభుత్వం నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, చంద్రకళ, మమత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు చందుర్తి మండలంలో ఎమ్మెల్యే పర్యటన...

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలంలో గురువారం వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు పర్యటిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సింగాపూర్ ఉదయం 10.30 హైస్కూల్లో డైనింగ్ హాల్ ప్రారంభం, గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన, దళితబంధు ప్రారంభం, రెడ్డి సంఘం భవనం ప్రారంభం, గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన అనంతరం సభా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మర్రిగడ్డ మధ్యాహ్నం 12 గంటలకు మండల నాయి బ్రాహ్మణ సంఘం భవనానికి శంకుస్థాపన, రామారావుపల్లిలో మధ్యాహ్నం 12.30 ని.లకు కిచెన్ షెడ్ ప్రారంభం, లింగంపేటలో మధ్యాహ్నం 1 గంటలకు వాటర్ ప్లాంట్ ప్రారంభం, మల్యాలలో మధ్యాహ్నం 1.30లకు హెల్త్ సబ్ సెంటర్ 20 లక్షలతో నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం సభావేదికలో ప్రసంగిస్తారన్నారు. చందుర్తిలో మధ్యాహ్నం 2 గంటలకు ఐకెపి ఆధ్వర్యంలో రైతులకు అద్దె వ్యవసాయ యంత్రాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.



# శ్రీరామా విద్యానికేతన్‌లో అంతర్జాతీయ యోగ దినోత్సవ



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామా విద్యానికేతన్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. పతాంజలి యోగ గురువు అన్నపూర్ణ ఈ సందర్భంగా యోగసనాలు, రామకృష్ణ మిషన్ అధ్యక్షులు యోగ మాస్టర్ శ్రీనివాస్ ధాన్యంపై అవగాహన కల్పించి, ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సూర్యదేవర వెంకటేశ్వర్ రావు, హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అడవీ శ్రీరాంపూర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో అంతర్జాతీయ యోగి దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. హోమియో వైద్యాధికారిణి డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుంగాని సమ్మయ్య, ఉప సర్పంచ్ మద్దెల దేవాకర్, ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ, వార్డు సభ్యులు ఆకోజ్ అశోక్, కొట్టె ఉపేందర్, గ్రామ కార్యదర్శి రాకేష్, బిరుదు గట్టయ్య, పూసాల గురు చరణా చారి, నిమ్మతి రాజేందర్, మారుపాక రోహిణి, శృతి, మారుపాక ప్రకాష్, మండల స్వామి, నిమ్మతి ఓదెలు, ఎడ్ల మొగిలి, అటెండర్ కృష్ణమూర్తి, ఎఎన్ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్స్ తదితరులున్నారు.

# యోగా చేస్తే శారీరక, మానసిక సమస్యల నుంచి కాపాడుకోవచ్చు

## - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



యోగా చేస్తే శారీరక, మానసిక సమస్యల నుంచి కాపాడుకోవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. బుధవారం జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలందరికీ జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని, యోగాను దినచర్యలో భాగం చేసుకొని, యోగా ద్వారా రోగాల భారీన పడకుండా కాపాడుకోవచ్చని, పిల్లల నుంచి పెద్దల వరకు యోగా చేయవచ్చని, యోగా చేస్తే శారీరక, మానసిక సమస్యల నుంచి కాపాడుకోవచ్చని అన్నారు. అసంక్రమిత వ్యాధులు సోకకుండా మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రతీ ఒక్కరూ లైఫ్ స్టైల్ మాడిఫికేషన్ చేసుకోవడానికి యోగా చాలా అవసరం అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్.రాజమౌళి, జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ మహేందర్, డాక్టర్ లావణ్య, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ హైందవి, రాజేందర్, డిపిఓ రాజేష్, ఎంపిహెచ్ఈవో రాఘవపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య కార్యకర్తలు, సూపర్ వైజర్‌లు, ఆశా కార్యకర్తలు, ఎంసిహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం దేవాలయాలకు పెద్దపీట

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం దేవాలయాలకు అధిక నిధులు కేటాయిస్తూ సుందరంగా నిర్మించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి,ధూళికట్ట సర్పంచి గొల్ల కావేరి భూమేష్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పురాతన బౌద్ధ క్షేత్రంలో సర్పంచి కావేరి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి బౌద్ధ క్షేత్రం అభివృద్ధి కి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా దేవాలయాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సింధుజ,మాడ కొండల్‌రెడ్డి,కె.వెంకటేశ్వరరావు,ఎల్లవ్వ,ఐలయ్యయాదవ్,ప్రభావతి,తంగేళ్ల స్వప్న,శ్వేతలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జూలపల్లి బాలుర పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉపసర్పంచి కొప్పుల మహేష్ మాట్లాడుతూ మోడీ ప్రధానమంత్రి అయ్యాక యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు వచ్చిందన్నారు. యోగ చేయడం వల్ల శారీరక మానసిక ప్రశాంతత ఉండడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆవుల రాజు,పీఈటీలు సురేష్,శ్రీవాణి,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామస్వామిని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ బుధవారం దర్శించుకున్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మసీదుల్లో, చర్చిల్లో సైతం ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాయాలన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణతో కలిసి సందర్శించగా, వేద పండితులు, ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్‌కు ఎదురేగి మేళ తాళాలతో, వేద మంత్రోచ్ఛరణలతో ఆలయంలోకి స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శ్రీ కోదండ రామాయాలన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, ఆలయ ఈవో శంకరయ్య, వేద పండితులు, ఆలమ అర్చకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఉన్నారు.



# యువత మాధక ద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్ధలకు దూరంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** యువత మాధక ద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్ధలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ అధ్వర్యంలో నేతన్న చౌక్ వద్ద మాధకద్రవ్యాలు, గంజాయి, మత్తు పదర్ధాల మీద అవగాహనకల్పిస్తు ఫ్లాష్ మాబ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ, ఫైన్ ఆర్ట్ కళాశాల తంగళ్లపల్లికి చెందిన విద్యార్ధులు నృత్య ప్రదర్శనలు రుపొందించారు. ప్లాకార్డ్స్ ప్రత్యేక ఆకర్షణంగా నిలిచి అందరిని ఆకట్టుకున్నాయి. ఎస్పి మాట్లాడుతూ యువత మాధక ద్రవ్యాలతో జీవితం నాశనం చేసుకోవద్దు అన్నారు. మత్తు పదార్ధలకు అలవాటు కాకుండా తల్లి దండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తన దృష్టి సారించాలని అన్నారు. మానసిక నిపుణులతో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కల్పించడం జరగుతుందని అన్నారు. మత్తులో యువతకు తెలియకుండా నేరాలకు పాల్పడి నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి మరే ఇతర మత్తు పదార్ధలు అమ్ముతున్న రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే గోప్యంగా ఉంచుతామని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, లక్ష్మారెడ్డి, ప్రిన్సిపల్ రజిని సిబ్బంది, పాల్గొన్నారు.








# దైనందిన జీవనంలో యోగా అవసరం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.హేమంత్ కుమార్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** దైనందిన జీవనంలో ప్రతీ ఒక్కరికి యోగా అవసరమని, యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.హేమంత్ కుమార్ అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. రామచంద్ర మిషన్ నుంచి వచ్చిన యోగా క్వాలిఫైడ్ ట్రైనర్ శ్రీధర్, యోగా ట్రైనర్ వీణలు ఈ సందర్భంగా కోర్టు సిబ్బంది ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా యోగా యొక్క విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం.అర్జున్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులున్నారు.

# దేవాలయాల అభివృద్ధి కోసం కృషి

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**





**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవస్థానంతో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలోని నంది చౌరస్తా సమీపాన గల నాగమయ్య దేవాలయ పునర్నిర్మాణం కోసం రూ.12 లక్షలతో ఆయన శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 24 దేవయాలకు ధూపదీప నైవేద్యం పథకాన్ని వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, ఉత్తర్వు పత్రాలను ఆయా దేవాలయాల పూజారులకు అందజేశారు. అలాగే అంతకుముందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక లక్ష్మినరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 150 జంటలతో సామూహిక సత్య నారాయణ వ్రతాలను నిర్వహించగా, మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.










# జిల్లా వ్యాప్తంగా అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ గురువారం జరిగే అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాలో అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించాలని, గ్రామాలలో ఉన్న అమరవీరుల స్థూపాల వద్ద శ్రద్దాంజలి ఘటించాలని సిఎస్ తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేశారని జిల్లా కలెక్టర్లను, వివిధ విభాగాల అధికారులను, ప్రభుత్వ సిబ్బందిని సిఎస్ అభినందించారు. ప్రతి గ్రామంలో ఉదయం 11 గంటలకు సమావేశమై, అమరులకు శ్రద్దాంజలి ఘటించి, మౌనం పాటించాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంలో అమరుల సంస్మరణ తీర్మానం, ఇదే విధంగా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్తులు, కార్పోరేషన్లు, జిల్లా పరిషత్తులలో శ్రద్దాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించాలని, నిర్ణీత ఫార్మాట్‌లో అమరుల సంస్మరణ తీర్మాణాలు చేయాలని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని అన్ని విద్యాలయాల్లో ప్రార్థనా సమావేశంలో అమరుల స్మృతిలో 2 నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను స్తుతించాలని సిఎస్ తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక అమరవీరుల స్తూపం వద్ద గురువారం రోజున ఉదయం 11 గంటలకు సంస్మరణ దినోత్సవం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు, ప్రజలు, అమరవీరుల కుటుంబాలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఆహ్వానించాలని అన్నారు. మున్సిపాలిటీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తులలో శ్రద్దాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించాలని అందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. అమరుల సంస్మరణ తీర్మానాలు చేయాలని తెలిపారు. ఉదయం 9 గంటలలోపే పూర్తి చేయాలని సూచించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు మంద మకరంద్, బిఎస్ లత, డిఈవో జగన్‌మోహన్‌రెడ్డి, డిఆర్డీవో లక్ష్మినారాయణ, డిపిఓ దేవరాజు, జెడ్పి సిఈవో రామాంజనేయులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగార్జున, మున్సిపల్ కమిషనర్స్ పాల్గొన్నారు.

## నేడు కరీంనగర్‌లో బీజేపీ ఇంటింటి ప్రచారంలో

# పాల్గొననున్న బండి సంజయ్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్‌కుమార్ గురువారం కరీంనగర్‌లోని 57వ డివిజన్ 173వ పోలింగ్ బూత్ పరిధిలో బీజేపీ ఇంటింటికి కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రచారంర నిర్వహిస్తారని కరీంనగర్ బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు తెలిపారు. మహా జన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సుపరిపాలనను ప్రతి ఇంటికి తెలియజేసే ఉద్దేశంతో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ శ్రేణులంతా తమ తమ పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ పట్టణంలో తన సొంత పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని గురువారం ఉదయం 7 గంటలకు చేపడతారని తెలిపారు.

## కాంగ్రెస్ నాయకులను, చిరు వ్యాపారులను

# అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాను

**- పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బుధవారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కరీంనగర్ సిటీలో పర్యటిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అదేవిధంగా పట్టణంలో చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నాను అని, మీరు రాజకీయ పర్యటనలు చేపట్టి నియోజకవర్గంలో పర్యటించే సందర్భంగా ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి, జైల్లో పెట్టి మీరు పర్యటనను విజయవంతంగా చేసుకుందామనుకుంటే పొరపాటే, వివిధ పోలీస్ స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్ నేతలను, చిరు వ్యాపారులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.